జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 5 | పక్షపత్రిక | మార్చి 1-15, 2013



## మాటల్లో అభివృద్ధి మంత్రం
## చేతల్లో ఎన్నికల తంత్రం

## 2013-14
## కేంద్ర బడ్జెట్



## నిస్తేజంగా రైల్వే బడ్జెట్



హైదరాబాద్‌లో నిజాంషుగర్ ఫ్యాక్టరీ భవిష్యత్తు రౌండ్‌టేబుల్




ముఖ్యమంత్రిని కలిసివస్తున్న రైతునాయకులు



ఖమ్మంలో స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో
ఆదర్శరైతుకు సన్మానం





హైదరాబాద్‌లో ఫ్యాప్సీహాలులో ఐఐఐటి విద్యార్థులతో జేపీ



విజయనగరం జిల్లా బందలుప్పిలో లోక్‌సత్తా కార్యాలయం





హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్ బాంబుపేలుళ్ళ బాధితులను పరామర్శిస్తున్న డా॥ జయప్రకాష్ నారాయణ్

జన రాజకీయం కోసం...

లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక మార్చి 1-15, 2013

సంపుటి - 4 సంచిక - 5

## లోపలి పేజీల్లో...

2013-14 కేంద్రబడ్జెట్ ముఖ్యాంశాలు ..... 5
భద్రతకి భరోసా లేని మహిళా సంక్షేమం......... 7
నిస్తేజం, నిరుత్సాహకరం :రైల్వేబడ్జెట్ పైజేపీ..... 8
గొప్ప అవకాశాన్ని జారవిడిచిన చిదంబరం .... 9
కొత్త చొరవల పదును లేని కేంద్ర బడ్జెట్ ..... 10
ఈశాన్య రాష్ట్రాలలో పాలక పక్షాలకే పగ్గాలు... 13
కీలక సంస్కరణలకు ఉపరాష్ట్రపతి, మంత్రిత్వశాఖల మద్దతు : జేపీ వెల్లడి................................. 14
సవాళ్లకు సంకేతాలు కమల్, బెంగాల్............16
జిల్లాల పనితీరు - ఒక పరిశీలన.................. 18
చట్టసభలలో మహిళా రిజర్వేషన్లకి మోక్షమెప్పుడు ..22
తెలంగాణ బేతాళ కథకు ముగింపు లేదా? ....... 27
శాసనసభ కమిటీ నివేదికను అమలు చెయ్యండి...30

సంపాదకవర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# మాటల్లో అభివృద్ధి మంత్రం చేతల్లో ఎన్నికల తంత్రం

## సంపాదకీయం

ఇది బడ్జెట్లకాలం. ముందు రైల్వేబడ్జెట్ తర్వాత కేంద్ర బడ్జెట్‌లు యథాప్రకారం వరసకట్టాయి. రైలు బడ్జెట్ పట్టాలు లేకుండానే సాగి పోయింది. రైల్వే లైన్ల విస్తరణ, పాత ప్రాజెక్టుల పరిపూర్తికి కేటాయింపులు అరకొరగా చేస్తూనే కొత్త లైన్లు, కొత్త సర్వేల ప్రకటనలతో సరిపెట్టారు. రైల్వేభద్రత, సౌకర్యాల పెంపు మాటల్లోనే తప్ప కేటాయింపులలో కనబడలేదు. రవాణా ఛార్జీలు పెంచి పెరిగిన ద్రవ్యోల్బణానికి సర్దుబాట్లు చెయ్యడం మినహా రైల్వేల ఆధునీకరణకు, పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యాన్ని విస్తరించడానికి, వివిధ రంగాలలో పెట్టుబడుల ఉపసంహరణల ద్వారా అదనపు వనరులు సాధనకు ఎలాంటి కొత్త చొరవలు చూపలేదు. యథాస్థితి తప్ప ఎలాంటి సంస్కరణలకు ఈ బడ్జెట్ దారి చూపలేదు.

ఇక కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థికాభివృద్ధిరేటును 8 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే లక్ష్యాల సాధనకు తగిన చర్యలను మాత్రం ప్రతిపాదించలేకపోయింది. ఇప్పుడున్న ఆర్థికాభివృద్ధిరేటు కేవలం 5.2 శాతం కావడానికి గల కారణాలను వివరించిందే తప్ప దీని నుండి బైటపడే ప్రత్యామ్నాయాలను వెల్లడించలేకపోయింది. నిజానికి ఆర్థికమంత్రి సాహసోపేతమైన నిర్ణయాలను ప్రకటించాల్సిన సమయం ఇది. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకించి రవాణా, విద్యుత్, ఇంధనం రంగాలలో పెనుమార్పులు తేవాల్సిన సమయం. బొగ్గు నిక్షేపాలున్నా దిగుమతులకు సొమ్ము వెచ్చించడం, విద్యుత్‌రంగ సంస్కరణలు, రోడ్డు, రైలు రవాణా వ్యవస్థలను వేగవంతం చెయ్యడం తక్షణ అవసరాలు వీటి కొరత వల్లే పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉత్పత్తి నిలిచిపోతున్నది. అయినా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించింది.

ఇక మంచి ప్రమాణాల విద్య, అందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తేవడం మీద దృష్టి పెట్టకుండా సేవలస్థితిని మెరుగు పర్చే చర్యలు చేపట్టకుండా చేసిన కేటాయింపులు ఎలాంటి ఫలితాలను ఇవ్వవు. స్వతంత్ర జీవనానికి ఇంతకు మించిన మార్గం లేదని తెలిసినా కూడా ఈ బడ్జెట్‌లో దాని ఊసు లేదు.

రానున్న ఎన్నికల నేపథ్యమే బడ్జెట్‌కు మార్గదర్శకం అయింది. మహిళల్ని ఆకట్టుకోడానికి "నిర్భయనిధి", మహిళాబ్యాంకు, శిశుసంక్షేమ కేటాయింపులు కనిపిస్తున్నాయి. యువతను ఆకర్షించడానికి నైపుణ్యాల సర్టిఫికేట్లు, 10,000 రూపాయలు ప్రత్యక్ష నజరానాలు, పేదలకు నగదు బదిలీ ప్రయోగాలు, అసంఘటిత కార్మికుల సంక్షేమ చర్యలు, కేవలం ఓట్లకోసం చేస్తున్న జిమ్మిక్‌లు తప్ప వేరు కావు.

మొత్తంమీద మాటల్లోనే అభివృద్ధి మంత్రం, చేతల్లో ఎన్నికల తంత్రంగా ఈ బడ్జెట్లు వున్నాయి. ◆



# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ఫ్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

***ఫోన్ నంబర్లు :***
***040- 23311817, 23311819,***
***23311820, 23312829***
***ఫ్యాక్స్ : 040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.



# 2013-14 కేంద్ర బడ్జెట్ ముఖ్యాంశాలు

- ఆదాయపు పన్ను శ్లాబులలో మార్పులేదు.
- రూ. 2-5 లక్షల మధ్య పన్ను పరిధిలోని వారికి రూ. 2 వేల పన్ను ఉపశమనం.
- రూ. కోటికిపైగా ఆదాయం కలిగిన వ్యక్తులకు 10 శాతం సర్‌ఛార్జి విధింపు.
- మొదటిసారి రూ. 25 లక్షల లోపు గృహ రుణాలు పొందేవారికి అదనంగా రూ. లక్షదాకా వడ్డీపై పన్ను మినహాయింపు.
- రూ. 50 లక్షలకు పైబడిన భూ లావాదేవీలపై 1 శాతం టీడీఎస్ విధింపు.
- 2013-14లో ద్రవ్యలోటు జీడీపీలో 4.8 శాతం. 2012-13లో ఇది 5.2 శాతం.
- ప్రణాళికా వ్యయం రూ. 5,55,322 కోట్లు, ప్రణాళికేతర వ్యయం రూ. 11,09,975 కోట్లు.
- కొత్త పన్నుల వల్ల ప్రభుత్వానికి రూ. 18 వేల కోట్ల ఆదాయం సమకూరుతుంది.
- రూ. 1000 కోట్ల మూలధనంతో దేశంలో తొలి మహిళా బ్యాంకు నవంబరులో ప్రారంభం.
- మహిళల భద్రత, సాధికారతకు రూ. 1000 కోట్లతో 'నిర్భయ' నిధి ఏర్పాటు.
- సిగరెట్లపై నిర్దిష్ట ఎక్సైజ్ సుంకం 18 శాతం దాకా పెంపు.
- రూ. 2 వేలకు పైగా విలువైన మొబైల్ ఫోన్లపై ఎక్సైజ్ సుంకం 6 శాతానికి పెంపు.
- ఎస్‌యూవీ వాహనాలపై ఎక్సైజ్ సుంకం 27 శాతం నుంచి 30 శాతానికి పెంపు.
- ఎక్సైజ్, కస్టమ్స్ రేట్లు, సేవల పన్ను రేట్ల(12 శాతం)లో ఎలాంటి మార్పులేదు.
- ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో రెండు కొత్త ఓడరేవుల ఏర్పాటు.
- చేనేత కార్మికులకు ఇచ్చే రుణాలపై 6 శాతం వడ్డీ రాయితీ.
- రక్షణకు రూ. 2,03,672 కోట్లు, విద్యకు రూ. 65,867 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ. 80,194 కోట్లు కేటాయింపు.
- జాతీయ ఆహార భద్రతా పథకం కోసం రూ. 10,000 కోట్లు కేటాయింపు.
- రక్షిత తాగునీటి పథకం, పారిశుద్ధ్యానికి రూ. 15,200 కోట్లు కేటాయింపు.
- వ్యవసాయ రుణ లక్ష్యం 2012-13లో రూ. 5.75 లక్షల కోట్లు కాగా.. ఇప్పుడది రూ. 7 లక్షల కోట్లకు పెంపు. ◆

# 2013-14 బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ. కోట్లలో)

| | 2012-13 బడ్జెట్ అంచనాలు | 2012-13 సవరించిన అంచనాలు | 2013-14 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 9,35,685 | 8,71,828 | 10,56,331 |
| మూలధన వసూళ్లు | 5,55,241 | 5,58,998 | 6,08,967 |
| మొత్తం వసూళ్లు | 14,90,925 | 14,30,825 | 16,65,297 |
| ప్రణాళికేతర వ్యయం | 9,69,900 | 10,01,638 | 11,09,975 |
| ప్రణాళికా వ్యయం | 5,21,025 | 4,29,187 | 5,55,322 |
| మొత్తం వ్యయం | 14,90,925 | 14,30,825 | 16,65,297 |
| రెవెన్యూ లోటు | 3,50,424 | 3,91,245 | 3,79,838 |
| ద్రవ్య లోటు | 5,13,590 | 5,20,925 | 5,42,499 |
| ప్రాథమిక లోటు | 1,93,831 | 2,04,251 | 1,71,814 |

| రాక | | పోక | |
|---|---|---|---|
| అప్పుల ద్వారా | 27 | కేంద్ర ప్రణాళికకు | 21 |
| కార్పొరేట్ పన్ను | 21 | వడ్డీలకు | 18 |
| ఆదాయపు పన్ను | 12 | రక్షణకు | 10 |
| కస్టమ్స్ సుంకాలు | 9 | సబ్సిడీలకు | 12 |
| ఎక్సైజ్ | 10 | ఇతర ప్రణాళికేతర వ్యయం | 11 |
| సేవా, తదితర పన్నులు | 9 | పన్నుల్లో రాష్ట్రాల వాటా | 17 |
| పన్నేతర ఆదాయం | 9 | రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రణాళికేతర వ్యయం | 4 |
| రుణేతర మూలధన వసూళ్లు | 3 | ప్రణాళిక సాయం | 7 |

# కేంద్ర బడ్జెట్‌లో సబ్సిడీల సంస్కరణలు

- **రూ. 27 వేల కోట్లకు పైగా కుదింపు**
- **ఇంధన సబ్సిడీలలో రూ. 31, 880 కోట్ల తగ్గింపు**

ఎరువులు.. ఇంధనం.. ఆహారం.. ఇలా అన్నింటిపైనా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలకు కోతలు తప్పేలా లేవు. పలు రంగాలకు కేటాయిస్తున్న సబ్సిడీల భారాన్ని తగ్గించుకోడానికే ప్రభుత్వం మొగ్గుచూపుతోంది. చిదంబరం బడ్జెట్ ఆ విషయాన్ని ప్రతిబింబిస్తోంది. గత సంవత్సరం కంటే 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 27,854 కోట్లు తక్కువగా సబ్సిడీలను ప్రకటించారు. ప్రస్తుత సంవత్సరంలో సబ్సిడీల బిల్లు మొత్తం రూ. 2,47,854 కోట్లు కాగా.. ఈసారి కేవలం రూ. 2.20 లక్షల కోట్లే ఇస్తామన్నారు.

**రంగాల వారీగా...:** ఇంధన సబ్సిడీలలో చిదంబరం భారీగా కోతలు పెట్టారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, గ్యాస్ సబ్సిడీల కోసం ప్రస్తుత ఏడాదిలో సవరించిన అంచనాల ప్రకారం రూ. 96,880 కోట్లు కేటాయించగా, 2013-14లో రూ. 65,000 కోట్లే కేటాయించారు. పెట్రోలు, డీజిల్ రేట్లు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. అంటే ఈ రూపేణా రూ. 31,880 కోట్ల భారం ప్రజల మీద పడుతుందన్నమాట. ఎరువుల సబ్సిడీలను కూడా కొద్దిమేర తగ్గించారు. ప్రస్తుతం రూ. 65,974 కోట్లున్న ఈ రంగానికి ఈసారి రూ. 65,971 కోట్లు కేటాయించారు. దీనిపై పరిశ్రమల వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే రూ. 30 వేల కోట్ల సబ్సిడీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాంటిది ఏ మాత్రం తగ్గించినా అస్సలు సరిపోవని అంటున్నాయి. ◆

# లోక్‌సత్తా టైమ్స్ సురాజ్యం ప్రత్యేక సంచిక

**మార్చి 16-31, 2013 లోక్‌సత్తా టైమ్స్ సురాజ్యం ప్రత్యేక సంచికగా వెలువరిస్తున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సురాజ్య ఉద్యమానికి సంబంధించిన వ్యాసాలు, ఫొటోలు, ఇతర ఉద్యమ వార్తాసమాహారంగా ప్రచురిస్తున్నాం.**

**- ఎడిటర్**

# భద్రతకి భరోసా లేని మహిళా సంక్షేమం

**దేశంలో మహిళల పరిస్థితి ఎంత మెరుగవుతోందని అనుకుంటున్నా ఇప్పటికీ వారికి సమానావకాశాలు, భద్రత రెండూ కొరవడుతున్నాయి. ఢిల్లీలో 'నిర్భయ'పై అత్యాచార ఘటన అనంతరం దేశవ్యాప్తంగా అతివలు వినిపించిన నిరసన గళం... వారిలో గూడుకట్టుకున్న ఆవేదనకు నిదర్శనం.**

### ఇదీ సాధించాం!

1. ప్రసూతి మరణాల సంఖ్య తగ్గింది. 2003లో ప్రతి లక్ష కాన్పులకు 301 మరణాలుండగా.. 2009లో 212కు తగ్గాయి. స్త్రీ శిశు పోషకాహం భద్రతకు ఉద్దేశించిన 'ఐసీడీఎస్' బాగా విస్తరించింది. 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు సేవలందిస్తున్నాయి.
2. మహిళాభివృద్ధికి కేంద్రం ప్రత్యేకించి 'జెండర్ బడ్జెటింగ్' విధానం ప్రవేశపెట్టింది. మహిళల కోసం వెచ్చిస్తున్న నిధులు, పురోగతి తేల్చిచెప్పటం దీని లక్ష్యం. దీని కింద 2005-06లో కేవలం 9 శాఖలు/విభాగాలే వివరాలందించగా.. 2011-12 నాటికి వీటి సంఖ్య 29కి చేరింది.
3. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలను ముందుకు తెచ్చారు. 2010 నాటికే 70 లక్షల సంఘాలు నాబార్డ్, బ్యాంకు రుణపరిధిలోకి వచ్చాయి.
4. మహిళా సంక్షేమ, సామాజిక ఆర్థిక అభివృద్ధి పథకాలను సమన్వయపరిచేందుకు 2010లో 'జాతీయ మహిళా సాధికారత మిషన్' ఏర్పాటయ్యింది.
5. స్త్రీల సామాజిక భద్రతకు ప్రాధాన్యం పెరిగింది. అత్యాచార బాధితురాలు మరణించిన సందర్భంలో దోషులకు మరణశిక్ష విధిస్తూ ఆర్డినెన్స్ తెచ్చారు.

### ఇవీ సమస్యలు

1. ఉద్యోగాల్లో మహిళల శాతం ఇప్పటికీ చాలా తక్కువ. కేంద్ర ఉద్యోగుల్లో 10% మించరు. 26 మంది సుప్రీం న్యాయమూర్తుల్లో మహిళలు ఇద్దరు. 634 హైకోర్టు న్యాయమూర్తుల్లో మహిళలు 54.
2. చాలాచోట్ల పేరుకే పదవులుగానీ.. అధికారం స్త్రీల చేతుల్లో ఉండటం లేదు. కీలక నిర్ణయాల్లో వారి భాగస్వామ్యం మృగ్యం.
3. పురుషుల అక్షరాస్యత 82.1% ఉండగా.. ఇప్పటికీ మహిళల్లో 65.1 శాతమే ఉంది.
4. గ్రామాల్లో పురుషుల దినసరి సగటు వేతనం రూ. 249.15 కాగా ఇదే పనికి మహిళలకు ఇస్తున్నది రూ. 155.87. ఇక పట్టణాల్లో పురుషుల రూ. 377.16 సంపాదిస్తుండగా, మహిళలకు రూ. 308.79 దక్కుతోంది.
5. మహిళాభ్యుదయానికి ఉద్దేశించిన పథకాలు చాలా ఉన్నా వాటికి కేటాయింపులు తక్కువ ఉంటున్నాయి. దాదాపు 60 పథకాల్లో ఆరోవంతు పథకాలకే రూ. 100 కోట్లకు మించి కేటాయింపులు ఉంటున్నాయి. ◆

## బడ్జెట్‌లో మహిళా సంక్షేమం

- మహిళా సాధికారత, రక్షణ, భద్రతల కోసం ప్రత్యేకంగా 'నిర్భయ నిధి' ఏర్పాటు. దీనికి ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు ఇస్తుంది. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ, ఇతర శాఖలు విధివిధానాలను రూపొందిస్తాయి.
- మహిళల కోసం రూ. వెయ్యి కోట్ల నిధితో ప్రభుత్వ రంగంలో ప్రత్యేక బ్యాంకు. అక్టోబరు నాటికి ఏర్పాటు.
- రూ. 97,134 కోట్లను మహిళలకు సంబంధించిన కార్యక్రమాలకు, రూ. 77,236 కోట్లను శిశు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించారు.
- సమాజంలో అత్యంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్త్రీలు, ఒంటరి మహిళలు, వితంతువులు ఆత్మగౌరవంతో హుందాగా జీవించేలా తోడ్పడేందుకు అవసరమైన కార్యక్రమాలను మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించనుంది. ఈ కార్యక్రమాలను ప్రారంభించేందుకు మంత్రిత్వ శాఖ అదనంగా మరో రూ. 200 కోట్లను ప్రతిపాదించింది.
- ఐసీడీఎస్‌కు రూ. 17,700 కోట్లు.
- రాజీవ్‌గాంధీ కౌమార బాలికల సాధికారత కార్యక్రమానికి రూ. 650 కోట్లు.
- ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ యోజనకు రూ. 500 కోట్లు
- సమగ్ర శిశు భద్రత పథకానికి రూ. 300 కోట్లు
- జాతీయ పోషణ మిషన్‌కు రూ. 300 కోట్లు

# నిస్తేజం, నిరుత్సాహకరం : రైల్వేబడ్జెట్‌పై జేపీ

'యథాతథ స్థితిని కొనసాగించేలా, సీదాసాదాగా, నిరుత్సాహకరంగా ఉంది" అని లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టిన రైల్వేబడ్జెట్ 2013-14పై లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ పెదవి విరిచారు.

రవాణా నెట్‌వర్క్‌ని అభివృద్ధికి చోదకశక్తిగా చేద్దామన్న సంకల్పంగానీ, సృజనాత్మకతగానీ కేంద్రప్రభుత్వంలో మచ్చుకైనా కనిపించలేదని జేపీ అన్నారు. చైనా కేవలం 8గంటలలో ప్రయాణించగలిగే 2600 కిలోమీటర్ల రైల్వేలైనును పూర్తిచేస్తే మనం మాత్రం బ్రిటీషు కాలం నాటి మౌలికసదుపాయాల చుట్టూనే తిరుగుతున్నామన్నారు.

కేవలం రూ.2లక్షలతో పూర్తికాగలిగే ప్రాజెక్టులు సైతం పెండింగ్‌లో ఉండగా, వాటి సంగతి వదిలేసి కొత్త ప్రాజెక్టుల్ని ప్రకటించారని జేపీ అన్నారు. హైస్పీడ్ రైలు నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయటం మాట అలా ఉంచి కనీసం సిగ్నళ్లను ఆధునీకరించేందుకు కూడా రైల్వేల వద్ద నిధులు లేవన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రైల్వేల ద్వారా 80శాతం ఉన్న సరకుల రవాణా ఈవేళ 20శాతం కంటే తక్కువకు పడిపోయిందని జేపీ అన్నారు. రైల్వేల వైఫల్యం వల్ల ట్రాఫిక్ రోడ్డు మార్గాలకు మళ్లిందని, పెరిగిన రోడ్డు రవాణా అవసరాల కోసం పెట్రోలియం ఉత్పత్తులను పెద్దఎత్తున దిగుమతి చేసుకోవాల్సిరావటం వల్ల విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని కోల్పోతున్నామని అన్నారు.

అభివృద్ధికి అత్యంత కీలకమైన రెండు రంగాలు- రవాణా, విద్యుత్- దెబ్బతినటం వల్ల భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రనష్టానికి గురైందని జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

### రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పట్లా నిర్లక్ష్యం

హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్ ప్రాజెక్టు రెండో దశ అమలుకు బడ్జెట్‌లో తగిన చర్యలు ప్రకటించలేదని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తిరుపతి, సికింద్రాబాద్‌ను ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్లుగా అభివృద్ధి చేస్తామని గత బడ్జెట్‌లో చేసిన వాగ్దానం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించలేదన్నారు. విశాఖపట్నంను దక్షిణమధ్య రైల్వేలో చేర్చాలన్న దీర్ఘకాలిక డిమాండ్ ఊసే లేదన్నారు. పూర్తయ్యేదశలో ఉన్న ప్రాజెక్టులపై రైల్వే మంత్రి శ్రద్ధ చూపలేదని కటారి ఒక ప్రకటనలో విమర్శించారు. ◆

## 2013-14 రైల్వే బడ్జెట్ సంగ్రహరూపం

| | | |
|---|---|---|
| మొత్తం ప్రణాళిక | : | రూ. 63,363 కోట్లు |
| స్థూల బడ్జెట్ మద్దతు | : | రూ. 2,000 కోట్లు |
| అంతర్గత వనరులు | : | రూ. 14,260 కోట్లు |
| మార్కెట్ రుణాలు | : | రూ. 15,103 కోట్లు |
| పీపీపీ | : | రూ. 6,000 కోట్లు |

### దేశంలో లక్ష్యాలు

- ★ కొత్తలైన్లు 500 కి.మీ
- ★ డంబ్లింగ్ 750 కి.మీ
- ★ గేజ్ మార్పిడి 450 కి.మీ
- ★ స్థూలట్రాఫిక్ ఆదాయం : రూ. 1,43,742 కోట్లు
- ★ సాధారణ వర్కింగ్ వ్యయం : రూ. 96,500 కోట్లు
- ★ ఆపరేటింగ్ రేషియో 88.8% నుంచి 87.8%కి తగ్గించడం
- ★ మిగులు నిధి రూ. 12 వేల కోట్లకు మించడం
- ★ 12 ప్రణాళిక ముగిసే నాటికి రూ.30,000 కోట్ల మిగులు నిధి ఏర్పాటు
- ★ కచ్చితంగా తీర్చాల్సిన అప్పుల కోసం డెట్ సర్వీస్ ఫండ్
- ★ ఇంధన వినియోగం, రైలు పెట్టెల నిర్వహణ సామర్థ్యం పెంపు

### గత బడ్జెట్‌లో కోతలు....

- ★ 1025 మిలియన్ టన్నుల లోడింగ్‌కు గాను 1007 మిలియన్ టన్నులే అయింది.
- ★ స్థూల ట్రాఫిక్ ఆదాయం రూ. 6,872 కోట్లు తగ్గిపోయింది
- ★ పింఛను చెల్లింపులు రూ. 1500 కోట్లు పెరిగాయి.

# చేజేతులా గొప్ప అవకాశాన్ని జారవిడిచిన చిదంబరం

## కేంద్రబడ్జెట్ పై జేపీ

**1991** తర్వాత ఓ పెద్ద ఆర్థికసంక్షోభం నుంచి భారతదేశాన్ని గట్టెక్కించే ఒక గొప్ప అవకాశాన్ని కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం కోల్పోయారని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. లైసెన్స్–పర్మిట్ రాజ్ వల్ల 1991 నాటి సంక్షోభం వస్తే, ప్రస్తుత సంక్షోభం ప్రజల అంతర్గత శక్తిని పెంచలేని పాలకుల వైఫల్యం వల్ల వచ్చిందన్నారు. గత ఇరవైఏళ్లలో ప్రజల ఆదాయం, ఆకాంక్షలు పెరిగాయని, సంక్షోభాన్ని గట్టెక్కించే చర్యలకు మద్దతివ్వటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నా కేవలం అధికార పీఠం గురించిన భయాందోళనలతో ఆర్థికమంత్రి యధాతథస్థితి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారన్నారు. ద్రవ్యలోటును ప్రస్తుత సంవత్సరం 5.3కి, వచ్చే ఏడాది 4.8 శాతానికి తగ్గించేందుకు చిదంబర చర్యలు తీసుకోవటం అభినందనీయమని, అయితే ఆర్థికవ్యవస్థను కాపాడటానికి ద్రవ్యలోటు కట్టడి ఒక్కటే సరిపోదన్నారు. “2013–14 కేంద్రబడ్జెట్‌పై ప్రజలలో ఎన్నో ఆశల్ని కల్పించి చిదంబరం విఫలమయ్యారు. చేతులు కాలినా ఆకులు పట్టుకోలేదు. ఈ బడ్జెట్‌తో నిన్న ఎలా ఉందో రేపు కూడా అలాగే ఉంటుంది” అని జేపీ వ్యాఖ్యానించారు.

కేంద్రబడ్జెట్‌పై గురువారం ఇక్కడ లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో జయప్రకాష్ నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ... పేదరికం పోవటానికి లోక్‌సత్తా ఎన్నో ఏళ్లుగా చెబుతున్న అవకాశాలు, విద్య, నైపుణ్యాలు, ఉద్యోగాలు, ఆదాయం అనే పంచసూత్రాల్ని అదేవరుసలో ఆర్థికమంత్రి చిదంబరం ప్రస్తావించారని, అయితే అవి అమలుచేయటంలో వైఫల్యానికి కారణాలేమిటో విశ్లేషించి నిర్దిష్ట పరిష్కార చర్యల్ని మాత్రం బడ్జెట్‌లో పొందుపరచలేదన్నారు. ఒక మనిషిని ఉద్యోగంలోకి తీసుకోవటానికి అయ్యే ఖర్చు గతంలోకంటే ఇప్పుడు 7–8 రెట్లు ఎక్కువ పెరగటం వల్ల యాంత్రీకరణవైపు మొగ్గుచూపుతున్నారని, ఇటువంటి పరిస్థితులలో పేదరికాన్ని తొలగించేందుకు కావలసిన మౌలికసదుపాయాల కల్పన గురించి మంత్రి మాట్లాడలేదన్నారు. ఉపాధికి కావలసిన మౌలికసదుపాయాల కల్పనలో భూసేకరణ దగ్గర్నుంచి లంచగొండితనం, అవినీతి పాలన, చట్టంతో సంబంధం లేని పాలన తదితర అంశాలు పట్టిపీడిస్తున్నాయని, ఈ వ్యవస్థీకృత వైఫల్యాలను చక్కదిద్దే ఏర్పాట్ల గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. ఢిల్లీలో నిర్భయ సామూహిక అత్యాచారం ఘటనను కేవలం మంత్రి ప్రస్తావించి వదిలేశారని, చట్టబద్ధ పాలనకు కావలసిన పోలీసు వ్యవస్థ బలోపేతం, న్యాయవ్యవస్థ పటిష్ఠత తదితర అంశాల మాటే లేదన్నారు.

ప్రైవేటీకరణ పుణ్యమాని పెరిగిన టెలిఫోన్ రంగం మినహాయించి మిగిలిన రంగాలు అధ్వాన్నంగా ఉన్నాయని, రవాణా, విద్యుత్ రంగాలు దిగజారిపోయాయని, లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టినవాళ్లు విద్యుత్‌లేక దివాళాతీస్తుంటే విద్యుత్‌రంగ ప్రక్షాళన గురించి బడ్జెట్‌లో నామమాత్రంగా ప్రస్తావించి చేతులు దులుపుకున్నారన్నారు. వందలకోట్ల టన్నుల బొగ్గు నిల్వలు మన భూగర్భంలో పుష్కలంగా ఉంటే, విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతున్నా ఫర్వాలేదు, దిగుమతి చేసుకోవటమే ప్రత్యామ్నాయమని ఆర్థికమంత్రే చెప్పటం బాధ్యతారహితమన్నారు. విద్యారంగంలో ప్రమాణాలు దిగజారాయని, 15ఏళ్ల లోపు పిల్లల చదువులపై 74దేశాల మధ్య సర్వే చేస్తే మనదేశం 73వ స్థానంలో ఉందని లోక్‌సత్తా పలుమార్లు పేర్కొందని, నాణ్యమైన ఫలితాలు కనిపించేలా విద్యారంగాన్ని బాగుచేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని కనీసం విశ్లేషించే ప్రయత్నం బడ్జెట్‌లో చేయలేదన్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయరంగం మీద ఆధారపడిన రైతులు, కౌలుదారుల ఆదాయాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి బడ్జెట్ పత్రంలో ఆలోచనే కనిపించలేదన్నారు.

వరుస ప్రభుత్వాల దుష్పరిపాలన, పేదరికాన్ని కొనసాగించే తాత్కాలిక పథకాలతో ఆంధ్రప్రదేశ్ ఎంత నష్టపోయిందో తాజా ఆర్థికసర్వే స్పష్టంగా చూపిందని, సమర్థపాలన ఉన్న బీహార్ వేగంగా వృద్ధి చెందుతుంటే, మనరాష్ట్రం మాత్రం నానాటికీ వెనకపట్టుపడుతూ 11–12 స్థానాలలో ఉందని, తాజా కేంద్రబడ్జెట్‌ను చూస్తే ఆంధ్రప్రదేశ్ బాటలోనే కేంద్రం కూడా ప్రయాణిస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. ◆

# కొత్త చోరవల పేదును లేని కేంద్ర బడ్జెట్

- డి.వి.వి.యస్. వర్మ

కేంద్ర బడ్జెట్ మీద ఈసారి దేశంలో కొంత ఆతృత కనిపించింది. 1991లో సరళీకరణ ప్రారంభం అయిన తరవాత రాను రాను బడ్జెట్ల మీద ప్రజల్లో ఆసక్తి తగ్గుతూ వచ్చింది. మొదటిది అంతవరకు ప్రతి బడ్జెట్‌లోనూ ప్రతి వస్తువుమీదా ఎంతోకొంత వడ్డింపులు వుండేవి. ఒకటి అరా రాయితీలు వుండేవి. బడ్జెట్ బయట వడ్డింపులు తక్కువగా వుండేవి. ఓటు బ్యాంకు ప్రజాకర్ష పథకాలు తక్కువగానే వుండేవి. ఇప్పుడు బడ్జెట్‌లో పన్నుల పెంపకాలు దాదాపు లేకుండా పోయాయి. వాట్‌తో దాని పని అది చేసుకుపోతున్నది. ఇక జి.యస్.టి వస్తే ప్రభుత్వాల పని మరీ తేలికవుతుంది.- ఇక రెండోది ప్రభుత్వ నియంత్రణలో వున్న వాటి ధరలను బడ్జెట్ వెలుపల పెంపుదల వుండేది. ఇప్పుడు గ్యాస్, ఆయిల్, ఫెర్టిలైజర్లు, ఇనుము, సిమ్మెంటు ఒక్కొక్కటి స్వేచ్ఛా మార్కెట్‌లోకి వచ్చేశాయి. అందువల్ల బడ్జెట్ అంటే కేవలం ఆదాయపు రాయితీలకు ఎదురుచూడడం తప్ప అంతా షరా మామూలే కావడంతో ప్రజల్లో ఆసక్తి తగ్గింది. వ్యాపార-వాణిజ్యవర్గాలు కూడా కొన్ని విధానపరమైన అంశాలకోసం ఎదురుచూడడం తప్ప ఆతృత వుండకుండా పోయింది. ఇదంతా మంచి పరిణామమే.

2013-14 బడ్జెట్‌కు వున్న నేపథ్యం వల్ల దీనిమీద చాలామంది ఆసక్తి చూపించారు. ఒకటి ఆర్థికాభివృద్ధి వేగం మందగించటం, ద్రవ్యోల్బణం ఎంతకీ దిగి రాకపోవడం, ప్రభుత్వం ఎన్నికల ముందు సంవత్సరంలోనే గ్యాస్, ఆయిల్ ధరలు మార్కెట్ ధరలకు దాదాపు దగ్గర చెయ్యడం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, సబ్సిడీలను క్రమబద్ధం చెయ్యడానికి నగదు బదిలీని ప్రారంభించడంలాంటి చర్యలు



తీసుకోవడంతో ఈ బడ్జెట్‌లో అదే దూకుడు వుంటుందని చాలామంది భావించారు. మందగించిన ఆర్థికాభివృద్ధిని తిరిగి పరుగులు తీయించడానికి కీలకరంగాలలో చర్యలు ఉంటాయని భావించారు. రెండోది ఎన్నికలకు ముందు వున్న బడ్జెట్ గనుక జనాకర్షణ పథకాల వెల్లువ వుంటుందని ఊహించారు. ఈ పూర్వరంగంలో బడ్జెట్ విశ్లేషణ చేసుకోవడం అవసరం.

2013-14 సంవత్సరానికి 16,65,297 కోట్ల బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి చిదంబరం ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ద్రవ్యలోటును 5.2 గానూ, సంవత్సరాంతానికి ద్రవ్యలోటు 4.8 కానున్నట్లు ప్రకటించారు. ముందుగా ద్రవ్యలోటును అదుపులో వుంచడంలో ఆర్థికమంత్రి కృతకృత్యులయ్యారనే చెప్పాలి. గ్యాస్, ఆయిల్, నగదు బదిలీలపై తీసుకున్న చర్యలు ఆర్థికమంత్రికి ఈ వెసులుబాటును కల్పించాయనే చెప్పాలి. కేవలం ద్రవ్యలోటు అదుపులో వున్నంత మాత్రాన పరిస్థితి సజావుగా వుందని ఎవరూ భావించకూడదు. మరొకపక్క ద్రవ్యోల్బణం ఇంకా వేధిస్తున్న సమస్యగానే వుండిపోయిందని గుర్తుంచుకోవాలి.

### ఇది ఎన్నికల బడ్జెట్

ఈ బడ్జెట్‌లో ఎన్నికల దృష్టి స్పష్టంగా కనిపిస్తున్నది. ఆర్థిక మంత్రి చిదంబరం మూడు తరగతులను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తన ప్రసంగంలోనే ప్రకటించారు. వారికి వాగ్దానాలను ఇచ్చారు. దేశప్రజలలో మెజారిటీగా వున్న మహిళలు, యువత, పేదలను ఆకర్షించడానికి ఈ బడ్జెట్‌ను ఎక్కు పెట్టారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అమానుష మానభంగం ఘటన నేపథ్యంలో మహిళల రక్షణకు, సాధికారతకు “నిర్భయనిధి” పేరుతో 1000 కోట్లు ప్రకటించారు. అలాగే మహిళలకు ప్రత్యేక బ్యాంకును ప్రతిపాదించారు. ఇది స్వయంసహాయ సంఘ మహిళల అవసరాలను, మహిళా వ్యాపార వాణిజ్యవేత్తల అవసరాలను తీరుస్తుందని ప్రకటించారు. అలాగే మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు 97,134 కోట్లు కేటాయింపులు చేశారు.

యువతకు నైపుణ్యాల అభివృద్ధికి నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను గతంలోనే ఏర్పాటు చేశారు. 10,00,000 మంది యువతకు ప్రత్యేక శిక్షణ పొందేలా వారిని ప్రోత్సహిస్తామని ఇందులో నైపుణ్యాల ప్రత్యేక పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్‌తోపాటు 10,000 రూపాయలు నజరానాను ప్రకటించారు. ఉద్యోగార్హమైన నైపుణ్యాలను పొందడానికి ఇది ప్రోత్సాహకారి అవుతుందని అన్నారు.

పేద ప్రజల కోసం ప్రారంభించిన నగదు బదిలీ పథకం “మీ సొమ్ము మీ చేతికి” అన్న నినాదంతో విస్తరించబోతున్నట్లు వెల్లడించారు. అలాగే అసంఘటిత రంగంలో వున్న రిక్షాడ్రైవర్లు, ఆటోడ్రైవర్లు, పారిశుధ్య కార్మికులు వంటి వారికి బీమా పథకాన్ని వర్తింపచేశారు.

మొత్తంమీద రాబోయే ఎన్నికల్లో మహిళల్ని, యువతని, పేదలనీ ఆకర్షించడానికి ఈ బడ్జెట్‌ను చిదంబరం సాధనంగా వినియోగించారు.

### ఆర్థికాభివృద్ధికి అరకొర చర్యలు

ఆర్థికాభివృద్ధి రేటు ఒకనాడు 9 శాతానికి చేరింది. ఇప్పుడు 5.4 శాతానికి పడిపోయింది. దీనిని 8 శాతానికి పెంచడం లక్ష్యంగా ఒక సవాలుగా ఆర్థిక మంత్రి వర్ణించారు. కాని దీనికి తీసుకున్న చర్యలు అంతంతమాత్రంగానే వున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో కొంతమేర రోడ్లకు సంబంధించిన కేటాయింపులు తప్పిస్తే కొత్త చొరవలు అంతగా లేవు. చిన్న పరిశ్రమలకు కొన్ని రాయితీలు ప్రకటించారు. రెండు పోర్టులను ఏర్పాటు, రెండు మూడు పారిశ్రామిక కారిడార్లు పని ప్రారంభం వంటి కొన్ని చర్యలున్నాయి.

కీలకమైన విద్యుత్, బొగ్గు కొరతల సమస్యల్ని పరిష్కరించకపోతే ఈ 5 శాతం వృద్ధిరేటు కూడా నిలబడే అవకాశం లేదు. విద్యుత్ కొరత మన ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీసింది. రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూషన్ కంపెనీల సంస్కరణల ప్రస్తావన తప్ప విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా గ్యాస్, బొగ్గు అందించే ఏర్పాటుకు తక్షణ చొరవలు ఈ బడ్జెట్‌లో లేవు. మనదేశంలో విస్తరమైన బొగ్గు నిక్షేపాలున్నా, తవ్వి తీసుకోడానికి తగిన పారదర్శకమైన ఏర్పాట్లు చెయ్యడంలో ప్రభుత్వం ఇప్పటికే విఫలం అయింది. ఆయిల్ దిగుమతులతోపాటు విదేశీమారక ద్రవ్యాన్ని కొల్లగొట్టేదిగా బొగ్గు కూడా తయారైంది. బొగ్గు, గ్యాస్ పై విధాన నిర్ణయాలకు వేచి వుంటేది గానే బడ్జెట్ ప్రసంగం సాగింది.

వ్యవసాయరంగానికి 27,049 కోట్లు కేటాయించినా, కీలకమైన వ్యవసాయ మార్కెట్ల విస్తరణకి, స్టోరేజీ సౌకర్యాలకు అదనపు విలువ సమకూర్చే స్థానిక పరిశ్రమలకు, దళారీవ్యవస్థ

రద్దుకు ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదు. గ్రామ పంచాయతీలలో గోడౌన్‌ల నిర్మాణానికే పరిమితం చేశారు. పామాయిల్ దిగుమతి సుంకాలపై రైతు వ్యతిరేక విధానాలను సవరించలేదు. కేవలం బడ్జెట్‌కి సంబంధంలేని బ్యాంక్ రుణాలను 5 లక్షల కోట్ల నుండి 7 లక్షల కోట్లకు పెంచారు.

ఇక విద్యారంగానికి కేటాయింపులు పెంచారు. మానవ వనరుల అభివృద్ధి శాఖకు 86,000 కోట్లు కేటాయించారు. కాని విద్యాప్రమాణాల మీద ఎలాంటి దృష్టి పెట్టలేదు. హైస్కూలు విద్యమీద, పాఠశాల విద్య మీద అంతర్జాతీయ, జాతీయ సర్వేల నివేదికలు దయనీయమైన స్థితిలో వున్నా విద్యాస్థాయిని ప్రతి ఏటా వెల్లడిస్తున్నాయి. అయినా మంచి ప్రమాణాల బోధన, దానికి తగ్గ పరీక్షలు, పాఠశాలల అజమాయిషీ, విద్యా హక్కు చట్టం అమలుకు చర్యలు వంటి అంశాలు విస్మరణకు గురయ్యాయి. అందరికీ విద్య అంటేనే సరిపోదు. అందరికీ మంచి ప్రమాణాల విద్య, డబ్బుతో, పుట్టుకతో నిమిత్తం లేకుండా అందించే ఏర్పాట్లు జరగకపోతే సమీకృత అభివృద్ధి అన్న మిథ్యే అవుతుంది. పేదరిక నిర్మూలనకు వేలకొట్లు ఖర్చు చేస్తున్నా, స్వతంత్ర జీవనానికి, ఎదిగే అవకాశాలకు వీలు కలిగించే విద్యాహక్కు అందించకపోతే పేదరికం శాశ్వతం అవుతుంది. ఎదిగే అవకాశం మృగ్యం అవుతుంది.

అందరికీ ఆరోగ్యం పేరుతో జాతీయ ఆరోగ్యమిషన్ కార్యకలాపాలను పట్టణాలకు కూడా విస్తరింపచేశారు. ఈసారి వైద్య – ఆరోగ్య రంగాలకు కొంత కేటాయింపులు పెంచారు. ఇక్కడా అదే సమస్య. మంచి ప్రమాణాల వైద్యసేవలు ప్రజలకు అందడం లేదు. దీనికి ఈ బడ్జెట్‌లో కూడా ఎలాంటి ప్రాధాన్యతా లభించలేదు.

గ్రామీణాభివృద్ధికి కార్యకలాపాలకు 80,194 కోట్లు కేటాయింపులు చేశారు. ప్రజలు నివసించే చోట వారికి శుద్ధి చేసిన మంచినీరు ఈగలు, దోమలు లేని పారిశుద్ధ్యం, రోడ్లు, గృహవసతి కల్పనకు వీటిని ఉద్దేశించారు. కాని పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అధికారాలు, సిబ్బంది బదిలీ కాకుండా నేరుగా వాటికి నిధులు కేటాయింపులు జరపకుండా ఢిల్లీలో వేస్తే సడక్‌యోజనలు, ఆవాసయోజనలు, శానిటేషన్ పథకాలు ఆశించిన ఫలితాలనివ్వవు.

మొత్తంమీద ఈ బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఆర్థికాభివృద్ధి గురించి కొన్ని ప్రస్తావనలున్నా ఆర్థిక సంస్కరణలు సాహసోపేతమైన నిర్ణయాలకు ఈ బడ్జెట్ దూరంగా వుంది. విధానాల ప్రస్తావనే గాని ఆచరణ పదును లేని బడ్జెట్‌గా వుంది.

మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్యసేవలకు ఈ బడ్జెట్ భరోసా ఇవ్వలేకపోయింది. ప్రజలు జీవించే చోట్ల మౌలిక వసతుల కల్పనకు భరోసా ఇవ్వలేకపోయింది. విద్యుత్, బొగ్గు రంగాల సంక్షోభాల పరిష్కారానికి దారి చూపలేకపోయింది. ఈ బడ్జెట్ గతాన్ని నెమరువేసుకున్నదీ కాదు, వర్తమానాన్ని అర్థం చేసుకున్నదీకాదు. అందుకే భవిష్యత్తు అవసరాలకు తగిన చొరవలు చూపలేకపోయింది. ◆


## FORM IV

1. Place of Publication : Hyderabad
2. Periodicity of its publication : Fortnightly
3. Printer's Name : Dr. Jaya Prakash Narayan
   Nationality : Indian
   Address : Flot No. B-504, Pasha Court, Somajiguda, Hyderabad-500082(A.P)
4. Publisher's Name : Dr. Jaya Prakash Narayan
   Nationality : Indian
   Address : Flot No. B-504, Pasha Court, Somajiguda, Hyderabad-500082(A.P)
5. Editor's Name : Dr. Jaya Prakash Narayan
   Nationality : Indian
   Address : Flot No. B-504, Pasha Court, Somajiguda, Hyderabad-500082(A.P)
6. Name and address of individual who own the news paper : Dr. Jaya Prakash Narayan
   Indian
   Flot No. B-504, Pasha Court,
   Somajiguda, Hyderabad-500082(A.P)

and partners or shareholders holding More than one per cent of the total capital NA

I, Dr. Jaya Prakash Narayan hereby declare that the particulars given above are true to the best of my knownledge and belief

Date : Ist March 2013 (Sd) (Jaya Prakash Narayan)
Signature of the Publisher

# ఈశాన్య రాష్ట్రాలలో పాలక పక్షాలకే పగ్గాలు




**మేఘాలయ**

| | 2008 (59) | 2013 |
|---|---|---|
| ఎన్‌సీపీ | 11 | 2 |
| ఎన్‌పీపీ | | 2 |
| హెచ్‌ఎస్‌పీడీపీ | 2 | 4 |
| యూడీపీ | 14 | 8 |
| ఇతరులు | 7 | 15 |
| కాంగ్రెస్ | 25 | 29 |

**త్రిపుర**

| | 2008 | 2013 |
|---|---|---|
| సీపీఐ | 1 | 1 |
| కాంగ్రెస్ | 10 | 10 |
| సీపీఎం | 46 | 49 |
| ఇతరులు | 3 | 0 |

**నాగాలాండ్**

| | 2008 | 2013 (59) |
|---|---|---|
| భాజపా | 2 | 1 |
| ఎన్‌సీపీ | 2 | 4 |
| కాంగ్రెస్ | 24 | 8 |
| ఇతరులు | 6 | 8 |
| ఎన్‌పీఎఫ్ | 26 | 38 |

- **త్రిపురలో లెఫ్ట్ ఫ్రంట్ వరుసగా ఐదోసారి ఘన విజయం**
- **మేఘాలయాలో కాంగ్రెస్..**
- **నాగాలాండ్‌లో ఎన్‌పీఎఫ్**

త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభ ఎన్నికల్లో ప్రభుత్వ అనుకూల పవనాలు బలంగా వీచాయి. ఈ మూడు ఈశాన్య రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్న పక్షాలే విజయం సాధించాయి. ఫిబ్రవరి 28న ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి.

మళ్లీ మానిక్‌దే సర్కార్ : త్రిపురలో వామపక్ష కూటమి వరుసగా ఐదోసారి అధికారాన్ని చేజిక్కించుకుంది. ముఖ్యమంత్రి మానిక్ సర్కార్ నేతృత్వంలోని ఈ పార్టీ.. మొత్తం 60 అసెంబ్లీ స్థానాల్లో 50 స్థానాలను గెలుచుకుంది.

మేఘాలయలో అత్యధిక సీట్లు సాధించిన ఏకైక పార్టీగా అవతరించి కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకుంది. 60 స్థానాల అసెంబ్లీలో కాంగ్రెస్ 29 సీట్లు గెలుచుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి కేవలం 2 సీట్లు తక్కువ. కాంగ్రెస్ మిత్రపక్షమైన యునైటెడ్ డెమోక్రటిక్ పార్టీ 8 సీట్లు గెలవడంతో... కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమయ్యింది.

నాగాలాండ్‌లో అధికార నాగాలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)... మూడింట రెండింతల మెజారిటీ సాధించి అధికార పీఠాన్ని నిలబెట్టుకుంది. 60 స్థానాల అసెంబ్లీలో (ఒక నియోజకవర్గంలో ఎన్నిక జరగలేదు) 38 సీట్లు సాధించింది. ఎన్‌పీఎఫ్ త్రిపురలో విజయం సాధించడం వరుసగా ఇది మూడోసారి. ◆

## బాబ్లీ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలి సుప్రీంకోర్టు తీర్పుని గౌరవించాలి

బాబ్లీ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు తీర్పుని అందరూ గౌరవించాలని జేపీ అన్నారు. బాగ్లిహార్ ప్రాజెక్టు వివాదాన్ని భారత్, పాకిస్తాన్‌లు సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోగలిగినప్పుడు, తాగునీటికి సంబంధించిన ఒక ప్రాజెక్టుపై భారత్‌లోని రెండు రాష్ట్రాలు యుద్ధవాతావరణాన్ని సృష్టించటంలో అర్థంలేదని, అత్యున్నత న్యాయస్థానం తీర్పుని మన్నించి బాబ్లీ వివాదాన్ని మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లు సామరస్యంగా పరిష్కరించుకోవాలని జయప్రకాష్ నారాయణ్ సూచించారు.

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ, కార్యదర్శి పి.భాస్కరరావు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# కీలక సంస్కరణలకు ఉప రాష్ట్రపతి, మంత్రిత్వశాఖల మద్దతు

## జేపీ వెల్లడి

రాజకీయాలలో, పాలనలో ప్రజల సాధికారతను పెంచే దిశగా లోక్‌సత్తా రూపొందించిన ఎన్నికల సంస్కరణ ప్రతిపాదనలకు, పలు కీలక బిల్లులకు ఉప రాష్ట్రపతి, కేంద్ర న్యాయశాఖామంత్రి సూత్రప్రాయంగా మద్దతు తెలిపారని, పార్లమెంటు సమావేశాలలో కొన్ని బిల్లులు చట్టరూపం దాల్చే అవకాశముందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తెలిపారు.

ఎన్నికల, న్యాయ, పంచాయతీరాజ్ తదితర సంస్కరణలకు, బిల్లులకు మద్దతు కోరుతూ ఈనెల 19, 20 తేదీలలో ఢిల్లీలో పలువురు ప్రభుత్వ, రాజకీయ కీలక వ్యక్తులను కలిసిన జేపీ, తన పర్యటన వివరాలను ఫిబ్రవరి21న ఒక ప్రకటన ద్వారా మీడియాకు విడుదల చేశారు.

అవినీతి డబ్బుకు, కండబలానికి ఆస్కారం లేకుండా సమర్థులు, నిజాయతీపరులు ఎన్నికలలో పోటీచేసేందుకు వీలుగా దామాషా ఎన్నికల పద్ధతి తేవాల్సిన అవసరంపై, ఉన్నత న్యాయవ్యవస్థ నియామకాలలో రాజకీయ ప్రభావం లేకుండా చేసేందుకు జాతీయ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు, సామర్థ్యంకలవారు న్యాయవ్యవస్థలోకి ప్రవేశించేందుకు వీలుగా అఖిల భారత జ్యుడీషియల్ సర్వీస్ (ఐజేఎస్) ఏర్పాటుపై ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీతో చర్చించామని జేపీ తెలిపారు. ఈ అంశాలన్నీ కార్యరూపం దాల్చటానికి పూర్తి సహకారం అందిస్తానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చారని చెప్పారు.

కేంద్ర న్యాయశాఖామంత్రి అశ్వనీ కుమార్‌తో కూడా సుదీర్ఘ సమావేశం జరిగిందని, అవినీతి నిరోధానికి లోక్‌పాల్, పౌరులకు నిర్దిష్ట కాలపరిమితిలో ఒక హక్కుగా సేవలందిస్తూ ఆలస్యమైతే పరిహారం చెల్లించేలా సిటిజన్స్ సర్వీస్ గ్యారంటీ చట్టం, జాతీయ జ్యుడీషియల్ కమిషన్, ఐజేఎస్ ఏర్పాటు– ఈ నాలుగు బిల్లులకూ న్యాయశాఖామంత్రి నిర్దిష్ట సానుకూల హామీ ఇచ్చారని జేపీ తెలిపారు. గతంలో ప్రతిపాదించిన రెండు బిల్లుల స్థానంలో– సాధారణ సేవలు, ఎలక్ట్రానిక్ సేవలు రెంటినీ కలిపి ఒకే చట్టంగా రూపొందించవలసిందిగా పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన అభ్యర్థన మేరకు లోక్‌సత్తా సర్వీస్ గ్యారంటీ బిల్లుని రూపొందించింది, లోక్‌పాల్‌తోపాటు ఈ బిల్లును కూడా పార్లమెంటులో ఆమోదింపచేసేందుకు గట్టి కృషి చేస్తామని మంత్రి చెప్పారన్నారు. దాంతోపాటు దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థను గూర్చి న్యాయశాఖా మంత్రితో సవివరంగా చర్చించినట్టు జేపీ తెలిపారు.

అలాగే జిల్లా పాలన మొత్తానికీ కేంద్రబిందువుగా ఒకే జిల్లా కౌన్సిల్ ఏర్పాటు దగ్గర్నుంచీ గ్రామాలలో పౌరులకు తలసరి రూ.1000 లభించేలా చర్యల వరకూ పంచాయతీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలకు సంబంధించి, పంచాయతీలలో మెరుగైన సేవల కోసం కేంద్రం నియమించిన నిపుణుల అధ్యయన కమిటీకి సారథ్యం వహిస్తున్న మణిశంకర్ అయ్యర్‌తో, ఇతర కమిటీ సభ్యులతో క్షుణ్ణంగా చర్చించామని జేపీ తెలిపారు. "గ్రామ పంచాయతీలను సమూలంగా పునర్ వ్యవస్థీకరించి ఒక్కో పంచాయతీకి కనీసం 10,000 జనాభా ఉండేలా చేయాలి లేదా అంతే జనాభా ఉండేలా కొన్ని గ్రామాలను కలిపి సముదాయంగా (క్లస్టర్)గా ఏర్పాటు చేయాలి. ఆ గ్రామపంచాయతీలో కంప్యూటర్ సహా అధునాతన సమాచార సాంకేతిక సదుపాయాలున్న కార్యాలయం, మంచి హైస్కూలు, ఆసుపత్రి, రైతులకు మార్కెట్, బస్‌స్టేషన్, పశువుల ఆసుపత్రి, సంచార గ్రామన్యాయాలయం, బ్యాంకుశాఖ సహా సకల సదుపాయాల్నీ విధిగా ఏర్పాటు చేయాలి.

2. ప్రతి పంచాయతీలో పౌరసేవల్ని తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా అందించేలా, ఆలస్యమైతే పరిహారం చెల్లించేలా సిటిజన్స్ ఛార్టర్లను అమలు చేయాలి.

3. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా చెల్లించే డబ్బును ట్రెజరీల ద్వారా నేరుగా చెల్లించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా ట్రెజరీలను కంప్యూటరీకరించి అనుసంధానం చేయాలి.

4. కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా ఏటా రూ.1,80,000 లక్షల కోట్ల నిధులు వస్తున్నాయి. ఆ డబ్బు

ఇంకా పెరిగే అవకాశముంది. అందులో సగం డబ్బును నేరుగా పంచాయతీరాజ్‌కు, ముఖ్యంగా గ్రామపంచాయతీలకు కేటాయించాలి. ఈ డబ్బులో ఎక్కువశాతం గనక గ్రామాలకు కేటాయిస్తే ఈదేశంలో ప్రతి పౌరునికీ ఏటా తలసరి కనీసం రూ.1000 వస్తుంది. స్థానికంగా అనేక సమస్యలకు సత్వర పరిష్కారం లభించి రాజకీయాలలో, పాలనలో పౌరుల భాగస్వామ్యం మెరుగుపడుతుంది. జిల్లా, మండల, గ్రామస్థాయి నిధుల వినియోగం పూర్తిగా స్థానికంగానే వినియోగమయ్యేలా చర్యలు తీసుకోవాలి. అక్కడ అవినీతి జరిగితే ఆస్తులు జప్తుచేసేందుకు, ఎన్నికైన ప్రజాప్రతినిధుల్ని పదవి నుంచి తొలగించేందుకు జిల్లా స్థాయిలో అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

5. మునిసిపాలిటీలు, గ్రామపంచాయతీలు అన్నిటికీ కలిపి జిల్లా స్థాయిలో పాలన మొత్తాన్నీ పర్యవేక్షించేందుకు 'జిల్లా కౌన్సిల్'ను ఏర్పాటు చేయాలి

... అని మణిశంకర్ అయ్యర్‌ను కోరాం. ఈ ప్రతిపాదనలన్నిటినీ ఆయన స్వాగతించారు. ప్రభుత్వం వైపు నుంచి తగుచర్యలకు స్పష్టమైన హామీ ఇచ్చారు" అని జేపీ తెలిపారు.

ఎన్నికల సంస్కరణలపై రాష్ట్రపతిని ఇప్పటికే కలిసి మద్దతు కోరామని, ప్రభుత్వంలోని ఇతర కీలక నాయకులను, ప్రధాన పార్టీల నేతలను త్వరలో కలిసి ఏకాభిప్రాయం సాధించేందుకు కృషిచేస్తామని, భారతదేశ సుస్థిరాభివృద్ధికి తక్షణావసరమైన ఈ సంస్థాగత మార్పుల కోసం ప్రభుత్వ, రాజకీయ వ్యవస్థలు కలిసివస్తాయని లోక్‌సత్తాకు విశ్వాసం ఉందని జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ◆

# స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

## సుప్రీం తీర్పును స్వాగతించిన జేపీ

స్థానిక ఎన్నికలకు అడ్డంకులు తొలగిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వు ఇవ్వటాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, ఎటువంటి ఆలస్యం లేకుండా ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ డిమాండ్ చేశారు.

సోమవారం ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను ఎలాగైతే ఖచ్చితంగా ఐదేళ్లకు నిర్వహిస్తున్నారో, అదేరీతిలో స్థానిక ప్రభుత్వాలకఎన్నికలను కూడా నిర్వహించాలని 73, 74 రాజ్యాంగ సవరణలు స్పష్టంగా చెబుతున్నా, రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నా, ఎన్నికల్ని వాయిదాలు వేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని, దురదృష్టవశాత్తూ కోర్టులు కూడా ఇందులో భాగస్వాములవతున్నాయని అన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని గుప్పెట్లో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం స్థానిక ఎన్నికలను అడ్డుకుంటోందన్నారు. ఈ రాజకీయ ఆటంకాలను అధిగమించేందుకు, రిజర్వేషనను రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి తేవాలన్నారు.

కేవలం ఎన్నికలను సకాలంలో జరపటమే కాకుండా, స్థానిక ప్రభుత్వాలకు అధికారాలను, నిధులను విధిగా ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్‌లో 10శాతం నేరుగా స్థానిక ప్రభుత్వాలకు కేటాయించాలని జేపీ డిమాండ్ చేశారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌కున్న సుమారు రూ.1,60,000 కోట్ల బడ్జెట్ నుంచి పంచాయతీలు, మునిసిపల్ వార్డులలోని పౌరులకు ఏటా తలసరి రూ.2,000 ఏటా వెళ్తుందని, స్థానికంగా అవసరమైన పనుల్ని ఎటువంటి జాప్యం లేకుండా నిర్వహించుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకేసారి 10శాతం ఇవ్వటం కష్టమనుకుంటే, కనీసం 5శాతం మేర తలసరి రూ.1000లనైనా వచ్చే బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. స్థానిక ప్రభుత్వాలలో అవినీతి జరిగితే చర్యలు తీసుకునేందుకు జిల్లా స్థాయిలో అంబుడ్స్‌మన్‌ని ఏర్పాటు చేయాలన్నారు. ◆

# సవాళ్లకు సంకేతాలు కమల్, బెంగాల్

ఇటీవల మనదేశంలో చోటుచేసుకున్న ఒక సంఘటనను, ఓ పరిణామాన్ని ప్రజలు కాస్త లోతుగా పరిశీలించాలి. విశ్వరూపం సినిమా విడుదల వివాదం సందర్భంగా ఆ చిత్రం హీరో కమల్‌హాసన్ స్పందన, పశ్చిమ బెంగాల్ దశ, దిశ– ఆ రెండు అంశాలు.



'విశ్వరూపం' అనే తన బహుభాషా చిత్రాన్ని సెన్సార్ పూర్తయిన తర్వాత కూడా మైనారిటీల మనోభావాల పేరుతో తమిళనాడులో విడుదల కాకుండా అడ్డుకోవటం పట్ల ఆ చిత్ర హీరో, సారథి కమల్ హాసన్ ఆమధ్య చాలా ఆవేదనతో స్పందించారు. అంతవరకూ హేతుబద్ధమైనదే. కానీ తన పట్ల ఇదేతీరుగా వ్యవహరిస్తే భారతదేశాన్ని వీడి వెళ్లిపోవటానికి సైతం వెనకాడనని ఆయన హెచ్చరించటం మాత్రం కొంత విభ్రాంతి కలిగించేదే, నిరుత్సాహ పరిచేదే. అసలే మనదేశంలో రోల్‌మోడల్స్ సంఖ్య తగ్గిపోతుండటం వల్ల ఇటీవల అనేక అనర్థాలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో సమాజంలో కాస్త పలుకుబడి, గౌరవం కలవాళ్లు కూడా బాధ్యతారహితంగా మాట్లాడటం పరిస్థితుల్ని మరింత దిగజారుస్తుంది. కమల్ హాసన్ ఎదుర్కొన్నది పెద్దనష్టమే కావచ్చు, కానీ ఆయన నోట భారతదేశాన్ని తోసిపుచ్చే స్థాయి మాటలు మాత్రం రావటం మాత్రం వాంఛనీయం కాదు. ప్రపంచానికి మనస్తత్వ విశ్లేషణ శాస్త్రాన్ని అందించిన ఇరవయ్యో శతాబ్దపు దిగ్గజం సిగ్మండ్ ఫ్రాయిడ్ కూడా ఇదేతరహాలో ఒకసారి నోరుజారారు. హిట్లర్ యూదు వ్యతిరేకత పట్ల ఆగ్రహంతో ఆయన జర్మనీ విడిచివెళ్లిపోతూ, తాను జర్మన్‌ని కాదని చెప్పుకోవటానికి సిద్ధమని ప్రకటించారు. కానీ ఫ్రాయిడ్‌కున్న నియంతృత్వ సవాళ్లు కూడా కమల్‌హాసన్‌కు లేవు. అణచివేతకు ఇక్కడ నాజీల పాలన లేదు. ప్రజలను సార్వభౌములుగా పేర్కొంటూ, అందరికీ సమానహక్కులను అందించే అద్భుతమైన రాజ్యాంగం ఉంది. ఇలాంటి దేశంలో సమస్యలకు మూలాల్ని గుర్తించకుండా, పరిష్కారంలో భాగంకాకుండా, ఇక అది తప్ప మార్గం లేదన్నట్టు దేశాన్ని విడిచివెళ్లి పోతాననటం కమల్ వంటి సుప్రసిద్ధ కళాకారుడికి ఎంతమాత్రం తగదు. పైగా భారత్ ఎన్నో మతాల, కులాల, సంస్కృతుల సమాహారమైన సంక్లిష్ట దేశం. ప్రభావశీలమైన వ్యక్తుల నోట ఒక తప్పుడు మాట చాలు, ప్రజల మధ్య చిచ్చుపెట్టి అపారనష్టం కలిగించటానికి.

ఇక పశ్చిమ బెంగాల్ గురించి. సుమారు మూడు శతాబ్దాల క్రితం నాటి రాజారామ్మోహన రాయ్ నుంచి నేటి అమర్త్యసేన్ వరకూ సామాజికంగా, రాజకీయంగా, ఆధ్యాత్మికంగా, సాహిత్యపరంగా, కళాపరంగా, ఆర్థికశాస్త్ర పరంగా భారతదేశాన్ని బెంగాల్ స్థాయిలో ప్రభావితం చేసిన రాష్ట్రం మరోటి లేదంటే అతిశయోక్తి కాదేమో. రెండు నోబెల్ బహుమతుల్ని మనకు అందించిన ప్రాంతమిది. బెంగాల్ లేకుండా భారత స్వాతంత్ర్యపోరాటాన్ని ఊహించలేం. గాంధీ భారతదేశంలో అడుగుపెట్టేనాటికి దేశ స్వాతంత్ర్యపోరాటానికి ఒక భూమికను ఏర్పరచటంలో కీలక పాత్ర పోషించింది బెంగాలీలే. ఆ తర్వాత కూడా బెంగాలీ యోధుడు సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర పోరాటంలో నిర్వహించిన పాత్రను జాతి ఎన్నడూ మరువలేదు. కానీ అలాంటి వంగభూమి ఈవేళ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంగా దశ, దిశ కొరవడి అయోమయంలో కొట్టుమిట్టాడుతోంది. రెండో స్వాతంత్ర్య పోరాటానికి దారి చూపే వారి కోసం ఎదురు చూస్తోంది.

సుమారు మూడు దశాబ్దాల పాటు సాగిన మార్క్సిస్టు పాలన తర్వాత పశ్చిమ బెంగాల్, మార్పు కోసం తృణమూల్ కాంగ్రెస్‌కు ఓటు వేసి మమతా బెనర్జీకి పట్టం కట్టింది. రోడ్ల మీద వీరంగం, రాస్తారోకోలు, జంకూగొంకూ లేకుండా ఎవరిమీదైనా వ్యక్తిగత దాడులకు దిగుతూ సంచనాలు సృష్టించటం, మొండితనం వంటివి గొప్ప నాయకత్వ లక్షణాలు అనుకోవటం ఎంత భ్రమో ఇప్పుడిప్పుడే బెంగాలీలకు అర్థమవుతున్నది. పార్టీ మారింది,

నేతలు మారారు తప్ప పాలనలో, రాజకీయంలో మౌలికమార్పు లేదని వారు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు.

మార్క్సిస్టు పాలన నుంచి మమత పాలన వరకూ బెంగాల్ రాజకీయ ప్రస్థానం ఆ రాష్ట్రాన్ని మరింత వెనకబాటుతనంలోకి నెడుతోంది. పరిస్థితిని మెరుగుపరిచేందుకు అక్కడున్న పౌరసమాజం, మేధావులు చేస్తున్న ప్రయత్నాలు కూడా యధాతథస్థితిని కొనసాగించేవిగా, బెంగాల్‌ను ఇంకా బూజు పట్టిన భావజాలంలోనే కొనసాగించేవిగా ఉన్నాయని ఇటీవల అక్కడి పరిణామాలను, అక్కడ్నుంచి వస్తున్న వార్తాకథనాలను పరిశీలిస్తే అర్థమవుతుంది.




నిజానికి బెంగాల్ టెలివిజన్లలో జరిగే రోజువారీ రాజకీయ చర్చలు చాలా సీరియస్‌గానే సాగుతాయి. ఏ ప్రాంతీయ భాషలోనూ కనిపించనంత సైద్ధాంతిక విశ్లేషణ అక్కడి టీవీ చర్చలలో కనిపిస్తుంది. కానీ అందులో రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే దార్శనికత, వాస్తవిక దృక్కోణం కనిపించదు. గ్రామీణ ప్రాంతాల మీద ఆధారపడిన బెంగాల్ అభివృద్ధికి కావలసిన నాణ్యమైన విద్య, ఆరోగ్యం, అధికార వికేంద్రీకరణ, అవినీతి నిర్మూలన, వ్యవసాయాన్ని లాభసాటి చేయటం, గ్రామీణ-పట్టణ ప్రాంతాల అనుసంధానం వంటి అంశాలేవీ వారి చర్చల్లో కనిపించవు. కేంద్రప్రభుత్వం నుంచి ఏటా రాష్ట్రాలకు వస్తున్న నిధులు పెరగటం ఇటీవల గణనీయ పరిణామం. ఉపాధి హామీ పథకం కావచ్చు, విద్య, ఆరోగ్యంకు సంబంధించిన పథకాలు కావచ్చు- ఏటా సుమారు రూ. 1,80,000 కోట్లు కేంద్రం నుంచి రాష్ట్రాలకు వస్తున్నాయి. ఈ మొత్తం ఇంకా పెరిగే అవకాశముంది. వీటిలో తమ రాష్ట్ర వాటాను సద్వినియోగం చేసుకుని గ్రామీణ బెంగాల్‌ను బాగుచేస్తే రాష్ట్రంలో మంచి మార్పుకు బలమైన పునాది ఏర్పడుతుందన్న ఊహ కూడా బెంగాలీ మేధావులలో కనిపించదు. మార్క్సిజానికి అనుకూలం, వ్యతిరేకం అనే రెండు కోణాలే తప్ప ప్రజల సాధికారత కోసం ఎటువంటి వ్యవస్థల నిర్మాణం చేయాలి, ఘనమైన బెంగాలీ వారసత్వాన్ని పునరుజ్జీవింప చేసి పెంపొందించటానికి ఎటువంటి భావజాలాన్ని, ఉద్యమాల్ని నిర్మించుకోవాలి అనే లోతైన ఆలోచన అక్కడ లోపిస్తోంది. పల్లెజీవితాలతో వారు పూర్తిగా సంబంధాన్ని కోల్పోయారు. పరిజ్ఞానం లేని చర్చలు, ఆలోచనాధోరణి అక్కడి సాహిత్యానికి కూడా శాపంగా మారుతోంది. బెంగాల్ నుంచి ఢిల్లీకి చేరుకుని జాతీయస్థాయిలో చక్రం తిప్పుతూ దేశ అత్యున్నతస్థాయి పదవుల్ని అలంకరించినవారితో సహా అక్కడి నేతలలో ఎక్కువమంది ఉన్నత, మధ్యతరగతి పెత్తందారీ భావజాలానికి ప్రతినిధులుగా మాత్రమే వ్యవహరిస్తున్నారుతప్ప బెంగాల్ పునరుజ్జీవనం గురించి పట్టించుకోవటం లేదు.

ఎంతో ప్రభావశీల చరిత్ర కలిగిన కమల్‌హాసన్, బెంగాల్- ఈవేళ మనదేశం ముందున్న ప్రధాన సవాళ్లకు రెండు కోణాల్లో సంకేతాలు. భారతదేశ పౌరసమాజంలో, రాజకీయాలలో సరైన నాయకత్వాన్ని, సెక్యులర్ జాతీయతా విలువల్ని, నైతికతను, లోతైన అధ్యయనాన్ని, దార్శనికతను, బహిరంగచర్చ ప్రమాణాలను పెంపొందించాల్సిన చారిత్రక అవసరాన్ని ఇవి స్పష్టంగా మన కళ్లకు కడతాయి. అంటే, వివక్ష లేకుండా ప్రతి బిడ్డా ఆత్మగౌరవంతో ఎదిగి తన కాళ్ల మీద తాను సాధికారతతో నిలబడేలా చేసేందుకు నూతన రాజకీయ సంస్కృతితో పోరాడుతున్న లోక్‌సత్తా రాజకీయ భావజాలమే ఈవేళ భారతదేశానికి పరిష్కారం.

బెంగాల్‌కంటే ఈవేళ కాస్త మెరుగ్గా కనిపిస్తున్న రాష్ట్రాలలో పరిస్థితి కూడా అంత గొప్పగా ఏమీ లేదు. చెప్పుకోదగిన అభివృద్ధి బాటలో ఉన్న రాష్ట్రాలలో కూడా అభివృద్ధి నమూనా సక్రమంగా లేదు. పేద-ధనిక అంతరాన్ని తీవ్రతరం చేసేలా ఆయా రాష్ట్రాలలో సంపద కొందరి వద్దే పేరుకుపోతూ సామాజిక సంక్షోభం పెరుగుతోంది. ఎంతోకొంత సుపరిపాలనకు కృషిజరుగుతున్న బీహార్‌లో సైతం ఇంకా నేరస్తులకు, దోపిడీదారులకు ఎన్నికలలో టికెట్లు కేటాయిస్తున్నారు. వారి మద్దతుతోనే ప్రభుత్వం ఏర్పడుతోంది.

అందుకే, అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేస్తూ ప్రజలకు సాధికారతనిచ్చే నూతన రాజకీయాన్ని బెంగాల్, కాశ్మీర్, గుజరాత్, అసోం, కేరళ, తమిళనాడు అని తేడా లేకుండా భారతదేశమంతటా సాధించేందుకు లోక్‌సత్తా పార్టీ నిలకడగా గట్టి ప్రయత్నం చేయాలి. ◆

**- 21వ శతాబ్దపు భారతీయుడు**

ఇంటి(గ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సేవలు

ఐసిడిఎస్ (సమగ్ర శిశు అభివృద్ధి సేవలు)

# జిల్లాల పనితీరు - ఒక పరిశీలన

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శిశువులు - చిన్న పిల్లల ఆరోగ్యస్థాయి

- ఇంజేటి సాయి చరణ్ తేజస్వి

**నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే**

జాతీయ గృహ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్‌హెచ్‌ఎస్–3) 2005–06 ప్రకారము 37 శాతము 3 సం॥లోపు చిన్న పిల్లలు, వారు ఉండవలసిన బరువు కంటే తక్కువ బరువు, కలిగి వున్నారని తెలుపుతున్నది. ఎన్.ఎఫ్‌హెచ్ ఎస్–2 ప్రకారము 3 సం॥లోపు అతి తక్కువ బరువు కలిగిన (3 సం॥లోపు) శిశువుల శాతము కంటే ఇది 4 శాతము ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ ఎత్తు (3 సం॥లోపు) పిల్లల శాతము 32. ఆంధ్రప్రదేశ్ యొక్క ఐఎమ్‌ఆర్ - 53/1000. గ్రామీణ ప్రాంతం ఐఎమ్‌ఆర్ 62/1000. ఆదర్శ సూత్రము భారతదేశ రాజ్యాంగము యొక్క ఆర్టికల్ –39, 45, 47 ప్రకారము ప్రజల, శిశువులు ఆరోగ్యకరముగా పెరుగుటకు అవకాశములను కల్పించవలెనని ఒక్కాణించియున్నది.

ప్రజల పోషకాహార విలువల పెంపుదల రాజ్యాంగం యొక్క ప్రథమ కర్తవ్యమని పైన పేర్కొన్న ఆర్టికల్ ద్వారా తెలుస్తుంది.

**ICDS సమగ్ర శిశు అభివృద్ధి సేవలు :**

1975 అక్టోబర్ 21న ICDS అనునది నవజాత శిశువుల సమగ్ర పెరుగుదల కొరకు ఉద్దేశించబడి మొదలయింది. దీని ప్రధాన ఉద్దేశాలకు వస్తే 0–6 సం॥ల వయస్సు గల శిశువుల ఆరోగ్య, పోషకాహార విలువను పెంచడము ముఖ్యమైనది. మానసిక, భౌతిక సామాజికపరంగా శిశువుల అభివృద్ధి; శిశు మరణాలు, పోషకాహారలోపాన్ని నివారించడం ముఖ్యమైనవి. అనేక ప్రభుత్వ శాఖలను ఒక్క తాటిపై తెచ్చి శిశువుల సమగ్ర అభివృద్ధిలో భాగంగా (సమతుల ఆహారము, ఆరోగ్యము అందరికీ అందుబాటులో తేవడము కూడా ప్రధానమైన ఉద్దేశము) తమ పిల్లల యొక్క ఆరోగ్య పరిరక్షణకు పోషక పదార్థాములు అవశ్యకత గురించిన విజ్ఞానము తల్లులకు తెలియజేయుట మరియొక ఉద్దేశము పై ఉదహరించిన ఉద్దేశాలు నెరవేరుట కొరకు అందించవలసిన సేవలేవనగా..

1. అదనపు పోషకాహార పదార్థముల సరఫరా
2. టీకాలు వేయడము
3. ఆరోగ్య పరిశీలన పరీక్షలు జరపడము
4. Referral వైద్య సేవలు
5. Preschool and Non formal education
6. పోషకాహార మరియు ఆరోగ్య విద్య

శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ గారి నేతృత్వంలో మూడు సమాజసేవా సంస్థలను సమన్వయ పరిచి ఒక సామాజిక ఆడిట్‌ను నిర్వహించారు. అనంతపురం జిల్లాలో 2008 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 154, పట్టణ, గ్రామీణ అంగన్‌వాడీల సెంటర్స్, 129 గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో సోషల్ ఆడిట్‌ను నిర్వహించారు.

### Issue - I

**దీని ప్రకారం తేలిన అంశాలు: అసంపూర్ణమైన నమోదు:**

1. 40 శాతం (61) అంగన్‌వాడీ Awcs లలో ఆ ప్రాంతానికి చెందిన 0–3 సం॥ అర్హత ఉన్న లబ్దిదారులందరు పిల్లలను నమోదు చేయబడలేదు.

2. 60 శాతము (93) Awcs లో మొత్తము పిల్లలకి Awcs లో చేరిన పిల్లల సంఖ్యకు వ్యత్యాసము లేదు. కాని వాస్తవానికి Awcs కి హాజరు అయిన పిల్లల సంఖ్య అతి తక్కువగా కనబడింది.

3. 48 శాతము (74) Awcs లో అందరూ పిల్లలూ (0–3 సం॥ల వయస్సు వారు) చేరలేదు. కొన్ని Awcs లు పిల్లల సంఖ్యను తక్కువ చేసి చూపించడం జరిగింది.

4. 38% (58) Awcs లలో గర్భిణీ స్త్రీల నమోదు Awcs

లో జరగలేదు. 51% Awcs లో సంటర్లలో అంగన్‌వాడీ కార్మికుల యొక్క నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వారు ఇంటింటి గణన (House hold servey) లో నిర్లక్ష్యం వహించారు.

5) 29 శాతం కన్పిస్తోంది (44) Awcs లో పాలిచ్చే తల్లుల నమోదులో అంగన్‌వాడీ కార్మికుల యొక్క నిర్లక్ష్యము కన్పిస్తోంది. ఇది కూడా ఇంటింటిగణనలో లోపమే.

6) పోషక లోపము కలిగిన శిశువులు మరియు తల్లులు ఉన్న Awcs యొక్క శాతము 31% (48) గా గుర్తింపబడినది.

ఒకవేళ పోషక లోపము గలిగిన పిల్లలు, తల్లులను గుర్తించినా వారికి పోషక పదార్థముల సరఫరా జరగలేదు. బాతలపల్లి ఎస్సీ కాలనీలో ఆరుగురు గర్భిణీ స్త్రీలలో హిమోగ్లోబిన్ శాతం 8జియం. కంటే తక్కువ వుండడము అంగన్‌వాడి కార్మికుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని సామాజిక ఆడిట్‌లో తేలింది.

## Issue - II

**పోషక పదార్థముల సరఫరాలో లోపములు :-**

పోషక పదార్థముల సరఫరాలో ముఖ్య ఉద్దేశము విటమిన్ ఎ, ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్‌లెట్‌లను అవసరమున్న వారికి సరఫరా చేయడము. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లోను శక్తినిచ్చు (హై కేలరీ) పెరుగుదల కొరకు ప్రోటీనులు 0–6 సం॥ పిల్లలు, **Adoloscent** అమ్మాయిలు, మరియు గర్భిణీ స్త్రీలకు ఇవ్వవలెను. ఈ పోషక పదార్థముల సరఫరా సం॥లో 300 రోజుల అనగా వారమునకు ఆరురోజులు నెలకు 25 రోజులు సరఫరా జరగాలి.

1. కాని బాలెపాలం, కనగానిపల్లి మండలంలో రికార్డులు లేవు. కొండాపురంలో 76 రోజులు సరఫరా జరగలేదు. దీనికి ముఖ్యపోషక పదార్థములు సరఫరా ప్రభుత్వము చేత జరపబడలేదు అని సామాజిక ఆడిట్‌లో తెలుస్తుంది.

2. పోషక ఆహార పదార్థముల దారి మళ్ళింపు : హైదరాబాద్‌లో గల **Ready to eat food manufacturing plant** నుంచి జిల్లా ముఖ్య పట్టణాలకు, అక్కడ నుండి **Awcs** కు సరఫరా జరగాలి. కాని ప్రభుత్వ అధికారుల సమాచారము ప్రకారము ఇది మార్కెట్టులో అమ్మకమునకు మరియు పశు గ్రాసములాగా దారి మళ్ళింపబడుతున్నాది.

3) దీర్ఘకాల నిరీక్షణ : మిట్టమధ్యాహ్నము 12.00 వరకు, ఒక హాజరు పట్టికలో పేరు పిలువుటకు పిల్లలు ఎండలో నిరీక్షించాల్సి వస్తుంది. దీని వలన వారి ఆకలి ఎక్కువయి శోష వచ్చినంత పని అవుతుంది. దీనివలన వారి ఏకాగ్రత మందగించడం వంటివి జరుగుతున్నాయి.

4) పోషక పదార్థముల నాణ్యత లోపము: 2008లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన ఆహార పధార్థములలో – ఉప్మా, కిచిడి, హల్వ చేరాయి. ఇవి నాణ్యత లోపము కారణంగా ఇవి తిన్న పిల్లలలో విరేచనాలు వంటి జరిగాయి. దీనికి ప్రధాన కారణము అస్తవ్యస్త సరఫరాయే.

5) దూరాలు : Awcs నుంచి, సరఫరా జరపబడవలసిన ప్రదేశాలు దూరంగా వుండుట వలన కూడా నిర్దేశించిన వారికి సరఫరా జరుగుట లేదు.

6) నిర్దేశించిన వారికి గౌరవంగా, స్వీకరించుటకు అవకాశము వుండటం లేదు. అందువలన గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లుల కొరకు ప్రత్యేకముగా వున్న పదార్థాములు వారింట్లో వారందరూ స్వీకరించుచున్నారు. Awcs లలో మహిళలు గౌరవంగా, అనుకూలంగా స్వీరించుటకు అవకాశము వున్న యెడల అది వారికెంతో మేలు చేయును.

## Issue - III

**ఆరోగ్య పరిరక్షణ**

1) **BCG- Vaccine** - సరిగా – ఇవ్వబడడం లేదు. Awcs తెలుపుతున్న కారణము ఒక్క **Vial** తెరవడానికి సరిపడా పిల్లలు ఉండడం లేదు. ఒక **Vial** తెరిచినచో ఐదు మంది పిల్లలు వుండాలి. లేనిచో అది వ్యర్థమవుతుంది. **5** Awcs లో ఐదుకంటే తక్కువ మంది పిల్లలు వచ్చారని వారికి **BCG** ఇవ్వలేదు.

2) శ్రీ **K.R.** వేణుగోపాల్ గారు స్వయంగా పరిశీలించిన **Register** లో తప్పక వేయవలసిన 3 డోసుల డిపిటి వేయబడలేదు. అదేవిధంగా **BCG** కూడ ఆలస్యంగా వేస్తున్నారు.

3) **ANM, AWW, ASHA** లలో సరియైన సమన్వయం, అవగాహన లేవు.

4) గుమ్మగట్ట ఎస్సీ కాలనీలో 3 నెలలుగా **ANM** వచ్చిన

జాడ లేదు. టీకాలు ఇచ్చే ప్రదేశాల గురించి కూడా ప్రచారము సరిగా లేదు.

5) ఆరోగ్య పరీక్షలు – జరుపుకోవాలని, మహిళలను, పిల్లలను చైతన్యవంతులు చేయడంలో అంగన్‌వాడీ కార్మికులు ముందుండి నడిపించాలి.

6) ఈ పరిశీలనలో తేలిన నిజమేమనగా 34 Awcs లో ఆరోగ్య పరీక్షలు జరపబడలేదు. 23 Awcs లో సరిగా జరగలేదు. 4 Awcs లో 3 నెలల కొకసారి జరిగాయి. కొన్ని చోట్ల అనారోగ్యమైన పిల్లలను గుర్తించినా 36 మంది మాత్రమే పి.హెచ్.సి. లేక హాస్పిటల్స్‌కు సిఫారసు చేయబడ్డారు.

7) గర్భిణీ స్త్రీల – పరీక్షలలో కూడా Awcs వారు సరిగా రానందుకు హెల్త్ చెకప్ సరిగా జరపబడలేదు.

8) వేయింగ్ మిషన్, బి.పి. మిషన్ వంటివి పి.హెచ్.సి.లో మాత్రమే వుండటం, సబ్ సెంటర్ హాస్పిటల్స్‌లో పరీక్షలకు వచ్చే వారికి అననుకూలము.

9) మందుల సరఫరా : 85 Awcs తెలిపిన ప్రకారం వాటికిచ్చిన మందుల కిట్స్‌లో మందులు లేవు. అవి ఖాళీగా వున్నాయి.

10) గర్భిణీ స్త్రీల యొక్క హిమోగ్లోబిన్ పర్సంటేజీ ఎంత వున్ననూ విటమిన్ ఎ, ఐరన్, Folic acid మాత్రలను సరఫరా చేయడం తప్పనిసరిగా వుండాలి.

కాని సరఫరా సరిగా జరగనందువలన గత ఐదు సం।7లుగా మాతాశిశు ఆరోగ్యము మీద తీవ్ర ప్రభావము చూపుతున్నది.

## Issue - IV

1) సిఫారసు సేవలు : వారి అనారోగ్య తీవ్రతను బట్టి రిఫరెల్ స్లిప్ ఇవ్వడం జరుగుతుంది. కాని పేదరికము మొదలగు సమస్యల వలన ఫాలోఅప్ యాక్షన్ సరిగా జరగడం లేదు. చాలాకాలంగా Awc కి సిఫారస్సు స్లిప్పులు అందించుట లేదు. / అందడము లేదు.

2) జనని సురక్ష యోజన కింద Referral ప్రభుత్వం నుండి Incentives ఇవ్వబడలేదు.

3) గుమ్మట్ట ఎస్.సి కాలనీకి చెందిన పాలిచ్చే తల్లులు తెలిపిన ప్రకారం వారికి Incentives ఇవ్వకపోగా వారినుండి డబ్బు డిమాండ్ చేశారని తెలుపుతున్నారు.

## Issue - V

1) ప్రి పాఠశాల విద్య : ప్రి– పాఠశాల విద్యాకేంద్రాలు సరిగా నడపబడడం లేదు. సరియైన యూనిఫామ్, టైమ్ లేకపోవడం, పిల్లల అనారోగ్యం, పిల్లల అనాశక్తి, తల్లితండ్రుల అనాశక్తి, అతిదూరము ముఖ్య కారణాలు.

## Issue - VI

1) అంగన్‌వాడీ వర్కర్స్ – అధిక శ్రమ: విద్యనందించుటలో వున్న అన్ని రకాల శ్రమలు ఒక్కరిపైనే వుండటం వలన Awc అధిక శ్రమగా భావిస్తున్నారు.

2) Awc కు వర్కర్స్ 25 కి.మీ. దూరం నించి రావడం వలన సమయ, సమన్వయ లోపాలున్నాయి.

3)అతి తక్కువ జీతభత్యములు : దశాబ్దాలుగా అతి తక్కువ జీత భత్యములు, ఈ రోజులలో వున్న ద్రవ్యోల్బణము (Inflation) జీవన విధాన ప్రమాణాలను దృష్టిలో వుంచుకొని, ఇతర సంస్థలలో ఇదే మాదిరి సేవలందించుచున్న వారితో సమానముగా వుండాలి.

4) రాజకీయ జోక్యము; లంచగొండితనము : ఇచ్చే ఈ అతి తక్కువ జీతభత్యము కూడా సరిగా చెల్లించడం లేదు. 4,5 నెలలుగా చెల్లింపులు సరిగా లేని అంగన్‌వాడి వర్కర్స్ సహాయకులకు ఇది చాలా దారుణము

5) ఇంటింటికి వెళ్ళి విచారించవలసిన అంగన్‌వాడి వర్కర్లు సరిగా చేయడం లేదు. లంచగొండితనము, నియామకములలో ఎమ్మెల్యే మాటనే చెల్లుబాటవుతుంది. కనుక, మితిమీరిన రాజకీయ జోక్యము వలన క్రమశిక్షణ లేదు.

6) రాజకీయ జోక్యము, లంచగొండితనము:

నియామకములలో, ఒక అంగన్‌వాడి వర్కర్ పోస్టునకు రూ.30,000/– సమర్పించిన సందర్భాలు, ఒక్క అనంతపురం జిల్లాలోనే కాక, ప్రకాశం జిల్లాలో రూ.70,000/– లంచాలు కూడా మనకు కనిపిస్తాయి.

7) రాజకీయ జోక్యము వలన సరియైన వారు నియమించబడడం లేదు. దీనివలన Awc క్రమశిక్షణ సరిగా కనిపించడం లేదు.

## Issue - VII

1) మౌలిక సదుపాయముల కొరత : మౌలిక సదుపాయములు సరిగా లేనందువలన అద్దె గదులలో అన్ని అననుకూలముల మధ్య, విధులను నిర్వహించడం చాలా కష్టం. చాలా Awcs లో తాగునీటి సరఫరా లోపము, మూత్రశాలల కొరత, తూనికల కొరత కలదు.

## Issue - VIII

1) పర్యవేక్షణ : (92) 60% అంగన్‌వాడీ సెంటర్లలో మాత్రమే పిల్లల పెరుగుదలలో పర్యవేక్షణ జరిగింది. (58) 38%లో సరిగా జరగనందుకు కారణము బరువు తూచే తూనికలు (మెషిన్స్) సరిగా పనిచేయడం లేదని తేలింది.

## Issue - IX

1) సామాజిక బాధ్యత – సామాజిక స్పృహ, విచక్షణ

సామాజిక విచక్షణ కారణంగా గుమ్మగట్ల ఎస్.సి, కాలనీలో ఎస్.సి. వండిన పదార్థాలను బి.సి, ఒ.సిల వాళ్ళు స్వీకరించలేదు. కనక ఇటువంటి సంకుచిత భావాలు ప్రజలలో నుండి పోయినప్పుడే – పరిశుభ్రతకు, నాణ్యతకు చోటు దక్కుతుంది. అంటరానితనము , కులవివక్ష రూపుమాపి మన అభివృద్ధికి పాటుపడాలని జనచైతన్యము కలిగినపుడే **ICDS** సంపూర్ణంగా జరుగును.

**Differently abled :** Differently abled పిల్లలను గుర్తించి – Referral hospitals కి పంపినా వారికి సరియైన ఆధారము లభించలేదు.

**Recommendations :**

1. యు.ఐ.డి. ఆధార్ – సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి వినియోగించి, యు.ఐ.డి. ఆధార్‌ను ఉపయోగించి లబ్దిదారులను గుర్తిస్తే, మినహాయింపబడిన వారిని తగ్గించవచ్చు. దీనివల్ల బోగస్ లబ్దిదారులను కూడ తొలగించవచ్చు. అంతేకాక, లబ్ధిదారులను గుర్తించడానికి, గ్రామసభ సభ్యులతో చర్చించి చేయవలెను. సోషల్ ఆడిట్‌ను, జరిపిస్తే దొంగపేరులను తొలగించవచ్చు.

2. పోషక ఆహార పదార్థముల దారి మళ్ళింపు తగ్గించుటకు, సరఫరా గొలుసులో పారదర్శకత్వాన్ని తీసుకొని రావలెను. అంతేకాక, గ్రామ పంచాయితీలను సాధికారం చేయగలిగితే అక్రమాలను అరికట్టగలము.

3. **BCG Vaccine** నుల ప్యాకేజింగు ఒక్క బిడ్డ మాత్రమే ఉన్నా ఇవ్వడానికి కూడా సరిపడేలా ఉండాలి. ఇప్పుడు కనీసము ఐదుగురు బిడ్డలు వస్తేకాని, (టీకాలు) **Vaccine** ఇవ్వడము జరుగుట లేదు.

4. **Aww** ల యొక్క జీతాల ఇపుడు అతి తక్కువగా ఉన్నాయి. **Aww** ల జీతాన్ని నెలకు రూ. 10,000; **Aww** సహాయకుల జీతాన్ని రూ. 5,000లకు మారిస్తే వారిలో ప్రేరణ పెరగడ వల్ల ఎంతో ఉత్సాహముతో ఉపయుక్తముతో పనిలో పాల్గొన గలరు. రూ. 10,000లను ఒకేసారి కాకుండా, వారి **(Aww)** పనితీరు ఆధారంగా ఇస్తే వారి నిర్వహణ మెరుగుపడటానికి దారి తీస్తుంది. ప్రోత్సాహకాలతో పాటు **Aww** లను జవాదుదారీలుగా మార్చేందుకు డిసిప్లినరీ చర్యలు తీసుకోవాలి.

5. **NIPCCD** యొక్క **'The handbook for Anganwadi' workers** ని తెలుగులోకి అనువదించి **Aww** అందరికీ పంచాలి. అప్పుడే **Aww** కు, **ANM, ASHA** ల యొక్క పాత్ర స్పష్టత మరియు పనితీరుల కలయిక కలుగుతుంది.

6. **ICDS** అమలు పంచే సిబ్బందిని సకాలములో రిక్రూట్ చేసుకొని ఖాళీలు లేకుండా చేయాలి.

**G.O.M.S.No. 41 (19, Nov 2008)** ద్వారా **ICDS** యొక్క ముఖ్యమైన బాధ్యతలని పంచాయితీలకు (స్థానిక ప్రభుత్వాలకు) వికేంద్రీకరించాలని ఆజ్ఞ జారీ చేసినప్పటికీ అది అమలులోకి రాలేదు. **Aww** లు కూడా ఈ దశకు వ్యతిరేకంగా నిలిచారు. భాగస్వాములందరు చర్చలు జరిపితే ఈ దశ మేరకు ముందుకు వెళ్ళగలము. స్థానిక ప్రభుత్వాలకి **Aww** ని పాత్ర యిచ్చి గ్రామసభను **Mothers 'Committee'** ప్రమేయము చేస్తే **Aww** ని పారదర్శకంగా, జవాబుదారీగా చేయవచ్చు.

7. **Aww** లను నియమకం చేసే కమిటీలో ఎమ్మెల్యే నిర్ణయమే అంతిమవుతుంది. రిక్రూట్‌మెంట్‌లో కలెక్టర్, ఎమ్మార్వో ఇద్దరు కూడా సమావేశమవ్వాలి. అర్హత, పలుకుబడి ఉన్నవారినే గ్రామసభ సలహామేరకు **Aww** ను నియామకం చేసుకోవాలి. ◆

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# చట్టసభలలో మహిళా రిజర్వేషన్లకి మోక్షమెప్పుడు?

- బండారు రామ్మోహన్‌రావు

*భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్థానిక ప్రభుత్వాల రిజర్వేషన్ల అంశంపై సందిగ్ధత తొలగిస్తూ ఎన్నికలకు లైన్ క్లియర్ చేస్తూ ఆదేశాలిచ్చింది. స్థానిక ప్రభుత్వాలలో రిజర్వేషన్లు 50శాతానికి మించకుండా చూడాలనే విషయంపై ఈ ఎన్నికలకు తాత్కాలికంగా క్లియరెన్స్ ఇచ్చింది. జరగబోయే ఎన్నికల్లో పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తూ ఎన్నికలు జరపుకోవచ్చని చెప్పింది. మహిళలకి 33శాతానికి బదులు 50 శాతానికి రిజర్వేషన్ కోటా పెంచేవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక ఆదేశాన్ని ఇచ్చింది. వచ్చే ఎన్నికల్లో ఇది అమలు జరిగితే స్థానిక ప్రభుత్వాల్లో ఎన్నికయ్యే సుమారు మూడు లక్షల ప్రజాప్రతినిధుల్లో సగం మంది మహిళలే ఉంటారు. గత రెండు దశాబ్దాలుగా అసెంబ్లీ, పార్లమెంటు లాంటి చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ మహిళల ఆకాంక్షల్ని తొక్కిపెడుతుంది. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ గురించి ఏ పార్టీ కాదనదు. కాని బిల్లు చట్టంగా మారదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఇది మరొక వంక నిరాశ పరిచే అంశం. కాని మహిళా రిజర్వేషన్లు వాటి పూర్వాపరాలు సీటుకు రిజర్వేషన్ల వల్ల నష్టం ఎలా వుంటుందో, అలాగే పార్టీలే మహిళలకు రిజర్వేషన్లను ఇచ్చే పద్ధతి వల్ల స్థానిక, సమర్థ నాయకత్వం కింది స్థాయినించే ఎలా వస్తుందో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివరించే వ్యాసం ఇది.....*

భారత రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాలలో వ్రాసుకున్న గ్రామ స్వరాజ్యభావనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఎనిమిదేళ్ళ తర్వాత కానీ ఒక రూపు రాలేదు. బల్వంతరాయ్ మెహత కమీషన్ సూచనమేరకు, ఆ కమీషన్ ఇచ్చిన నివేదికలోని అంశాల ఆధారంగా అప్పటి వరకూ జిల్లాలలో కొనసాగిన కమ్యూనిటీ డెవలప్‌మెంట్ 'బ్లాక్' ల స్థానే నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రవేశపెట్టబడింది. 1959 నుండే దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు మొదట రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలే శ్రీకారం చుట్టాయి.




1959 నుండీ మనరాష్ట్రంలో గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, మధ్యంతరస్థాయిలో పంచాయతీసమితి. (ఈ స్థాయిలో అప్పటికే అమలులో వున్న 'బ్లాక్' రద్దయింది.) జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌కు అంకురార్పణ జరిగింది. 1964 లో మన రాష్ట్రంలో సమగ్రమైన పంచాయతీరాజ్ చట్టం వచ్చింది. ఆ తర్వాత అశోక్‌మెహతా కమీషన్, సిఫార్సుల మేరకు మండల్ కమీషన్ సూచనల మేరకు మన రాష్ట్రంలో ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మధ్యంతర పంచాయతీరాజ్ వ్యవస్థలో 'మండలాలు' ఏర్పాటు చేసి సమితిస్థాయిని 20,30 గ్రామ పంచాయతీల స్థాయికి కుదించడం జరిగింది.

పంచాయతీరాజ్ వ్యవస్థలో ఈ మార్పులెన్ని చేసినా దేశమంతా ఒకే విధానం లేకపోవడం, ఎన్నికలు సక్రమంగా, క్రమపద్ధతిలో జరగకపోవడం, జిల్లాస్థాయిలో అంచెలు దేశమంతా ఒకే విధంగా లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టాఇష్టాలే రాజ్యమేలాయి. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించడం-నిధుల లేమి-అధికారాల కోతతో కునారిల్లిన పంచాయతీ రాజ్ వ్యవస్థను ఒక గాడిలో, ఒక క్రమపద్ధతిలో పెట్టడానికి అప్పటి ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ చేసిన మంచి ప్రయత్నం 73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామ, మండల జిల్లా పంచాయతీలతోపాటు మున్సిపాలిటీలకు జవసత్వాలు కల్పించడమే.

అప్పటివరకూ రాజ్యాంగలోని మౌళిక సూత్రాలకు అనుగుణంగా కేవలం చట్టసభలకే రాజ్యాంగపరంగా గుర్తింపు

వుండడం-పంచాయతీరాజ్ స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగపరమైన గుర్తింపు రాజ్యాంగంలో పొందు పరచకపోవడం వల్ల ఆ వ్యవస్థను తొలగించి దేశవ్యాప్తంగా ఒకే విధానంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడీలో పెట్టిన ఘనత రాజీవ్‌గాంధీదే

73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా వచ్చిన మహిళలకు స్థానిక ప్రభుత్వాల అన్ని స్థాయిలలో అన్ని పదవులలో 33శాతం రిజర్వేషన్ కల్పించబడింది. దీనితోపాటు ప్రతీ ఐదు సంవత్సరాలను తప్పనిసరిగా ఎన్నికలు జరపాలని నిర్దేశించడం.జిల్లా ప్రణాళిక సంఘలను (డి.పి.సి.) ఏర్పాటు చేసి, గ్రామీణ పట్టణ ప్రభుత్వాలను అనుసంధానం చేయడం. ఆ ఎన్నికలు జరపడానికి రాష్ట్రాలస్థాయిలో స్థానిక ఎన్నికలు కమీషన్ ఏర్పాటు పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి రాష్ట్రాల ఆర్థిక కమీషన్ ఏర్పాటు, గ్రామ పంచాయతీలలో గ్రామసభకు పరిపుష్టి చేసి రాజ్యాంగ ప్రతిపత్తినివ్వడం దేశ వ్యాప్తంగా మూడెంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం పంచాయతీలకు 29, మున్సిపాలిటీలకు 18 అంశాలను బదలాయించడం ఇలా ముఖ్యమైన ఏడు మార్పులను రాజ్యాంగసవరణ రాజ్యాంగంలోని 11, 12 షెడ్యూళ్ళలో పేర్కొంది.

మనదేశంలో ఈ 73, 74 వ రాజ్యాంగ సవరణలు పార్లమెంటులో 1992లో ఆమోదించబడి వివిధ రాష్ట్రాలలో ఆయా అసెంబ్లీ ఆమోదానికి నోచుకుని ద్వారా చట్టం రూపు ధరించే సరికి మరో రెండు మూడేళ్ళు పట్టింది. మన రాష్ట్రంలో ఈ రాజ్యాంగ సవరణలు 1994 లో అమలులోకి వచ్చాయి. 1995లో ఈ రాజ్యాగ సవరణలకు అనుగుణంగా మొదటిసారి పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి.

## మూడంచెలు ఆరు పదవులు

పంచాయతీరాజ్ వ్యవస్థ మూడంచెల నుండి తీసివేసి ఐదంచెలు చేశారని చాలామంది ప్రజాప్రతి నిధులతోపాటు, అధికారులూ, రాష్ట్ర ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రితోపాటు, ఇతర మంత్రులూ, ముఖ్యమంత్రులూ అనేకసార్లు అనడం మనం వింటున్నాం, చూస్తున్నాం. వీరంతా పంచాయతీరాజ్‌లోని అంచెల్ని పదవుల్ని మరచి వాస్తవాలను విస్మరిస్తున్నారనిపిస్తుంది.

73 వ రాజ్యాంగం సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా మూడెంచెల విధానమే అమలులో వుంది. మన రాష్ట్రంలోనూ అంతే కానీ కొత్తగా గతంలో మన రాష్ట్రంలో లేని యమ్.పి.టి.సి. , జెడ్.పి.టి.సి. పదవులు వచ్చాయి. వీటినే మనవారు అంచెలుగా లెక్కిస్తున్నారు. వాస్తవానికి ఇవి అంచెలు కావు గతంలో పంచాయతీ మెంబర్, సర్పంచ్ గ్రామంలో వుంటే మండల, జిల్లా పరిషత్ ఆధ్యక్షులు పై అంచెలలో వుండేవారు. ఇప్పుడు కూడా అంతే. గ్రామం మండలం, జిల్లా అనే మూడంచెల విధానమే అమల్లో వుంది. మండల జిల్లా ప్రాదేశిక సభ్యులు- ఛైర్‌పర్సన్ అనే రెండు పదవులు సృష్టించబడినాయి. దీంతో ఈ తిరకాసు అంతా ఏర్పడింది. ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడెంచెలూ,ఆరు పదవులు వున్నాయి. (పంచాయతీ మెంబర్, సర్పంచ్ యమ్.పి.టి.సి. ,ఎమ్.పి.పి.అధ్యక్షులు జెడ్.పి.టి.సి. జిల్లా పరిషత్ అధ్యక్షులు) గ్రామ, మండల, జిల్లా స్థాయి అంచెలు ఇదీమన రాష్ట్రంలో ఇప్పటి పంచాయతీరాజ్ స్వరూపం.

## మహిళా రిజర్వేషన్లు-మతబులెన్నో

73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా వచ్చిన మహిళా రిజర్వేషన్లకు ముందు మన రాష్ట్రంలో మహిళలకు పంచాయతీలలో మాత్రమే వార్డు మెంబర్లుగా రిజర్వేషన్ 20 శాతం మాత్రమే ఉండేది రాజ్యాంగ సవరణ ప్రకారం మూడంచెలూ-ప్రతీ రిజర్వేషన్ కేటగిరీలో అంటే యస్.టి. లకు 8 శాతం యస్.సి.లకు 18 శాతం, బి.సి.లకు 34 శాతం కల్పించిన రిజర్వేషన్స్‌లో కూడా అంతర్లీనంగా 33శాతం మహిళల రిజర్వేషన్లు కలిసేవున్నాయి.

1995లో రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో, జరిగిన పంచాయతీరాజ్ ఎన్నికలలో ఒక్కసారిగా గ్రామ మండల, జిల్లా స్థాయిలో నూతన మహిళా నాయకత్వం పెద్దసంఖ్యలో కావాల్సి వచ్చింది. అందుకు తగ్గ సామాజిక పరిస్థితి, సాంఘికస్థితి, ఆర్థిక పరిపుష్ఠిలేక ఆయా సీట్లకు ఎవరిని నిలబెట్టాలి అనే పరిస్థితి అన్ని పార్టీలకు వచ్చింది. దీన్ని అధిగమించడానికి తమ, తమ పార్టీలలో అప్పటికే వేళ్ళూనుకున్న పార్టీ కార్యకర్తలు, నాయకుల భార్యలను, తల్లులను, చెల్లెళ్ళనో అక్కలనో-వారి కుటుంబ సభ్యుల నుంచి పెట్టి- మగవారి రాజకీయ నిరుద్యోగాన్ని వారి కుటుంబ సభ్యుల ను రాజకీయాల్లోకి తెచ్చి తగ్గించగలిగారు. పదవి ఎవరికుంటే ఏంలే- మన ఇంట్లోనే వుందికాదా అని ఆయా 'మగ'

నాయకులు సంబరపడిపోయారు. ఇలా కాకుండా కొంతమంది కొత్తవారు మహిళలు రాజకీయలలోకి వచ్చినా ఆయా స్థానిక పరిస్థితులలో రిజర్వేషన్లు అనుకూలించక ఎన్నిక కాలేకపోయారు.

రాజకీయాలతో ఏ మాత్రం పరిచయం లేకపోవడం - వస్తూ వస్తూనే గ్రామాలకు రకరకాల పథకాల ద్వారా, సరాసరి అభివృద్ధి నిధులు రావడం- (జెఆర్‌వై, కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులు) వీటిని ఖర్చుపెట్టడంలో మెళకువలు తెలియకపోవడం-మహిళా ప్రతినిధులకే కాకుండా దళితులు, పేదలు, నిరక్షరాస్యుల నుండి ఎక్కువ సంఖ్యలో వచ్చిన ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులను పెట్టింది. దీంతో అధికారులు వీరిని తప్పుదోవ పట్టించడమో లేక - ఆయా గ్రామాలలోని పెత్తందార్లు దళిత, నిరక్షరాస్య సర్పంచులు, పురుషులైనా, మహిళలైనా వారిని తమ అదుపాజ్ఞల్లో పెట్టుకుని- అధికారంలోకి ఎవరొచ్చినా తమదే అసలైన అధికారం అని నిరూపించారు.

ఈ గొడవలో అధికారం ఏ మాత్రం అనుకూలించని, మహిళలు అన్నెం పున్నెం ఎరక్క ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టిన ప్రజాప్రతినిధులు చాలా మంది ఏడాది తిరక్కముందే సస్పెండ్ కావడమో, మండలస్థాయిలోనైతే అవిశ్వాస తీర్మాణాల రూపంలో రెండేళ్ళ తర్వాత పదవులు కోల్పోవడమో జరిగింది. ఇలా సస్పెండ్ అయినవారు పదవులు కోల్పోయినవారిలో చాలామంది మహిళలు, దళితులు, నిరక్షరాస్య సర్పంచ్‌లే కావడం గమనార్హం. ఆ తర్వాత వారి స్థానాల్లో భూస్వాములూ, అగ్రవర్గాలూ రాజకీయ నేపథ్యం గలవారూ రాజకీయాలలో పాతుకుపోయి అదే వృత్తిగా కొనసాగుతున్నవారే మిగతా 3,4, ఏళ్ళు రాజ్యమేలడం జరిగింది.

1995 లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు 2000 సం॥లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరగాల్సి వున్నా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులు తమకు అనుకూలంగా లేవనుకుని ఎన్నికలు జరపకపోవడం ఆ తర్వాత పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు కోర్టుల్లో రిట్లు వేయడం మూలాన కోర్టులు ప్రభుత్వానికి అక్షింతలు వేసి వెంటనే ఎన్నికలు జరపండని ఆదేశించిన నేపథ్యంలో 2001లో రెండవసారి 2006లో మూడవసారి ఎన్నికలు జరిగాయి. 2000, 2005, 2010 ఎన్నికలు వాయిదా పడ్డాయి. 2001, 2006లో ఎన్నికలు జరిగినా 2011లో జరగాల్సిన ఎన్నికలు మళ్ళీ వాయిదా పడ్డాయి. తరువాత జరిగిన ఎన్నికలలో రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు మారడం వల్ల మొత్తం సీట్లలో 73 శాతం సీట్లకు స్థానచలనం కలిగె ఆయా సీట్లు అంతకుముందున్న సామాజిక వర్గాలనుండి వేరే సామాజిక వర్గానికి రిజర్వ్ కావడం-మహిళా రిజర్వేషన్ల వల్ల మొత్తంగా రిజర్వేషన్‌లలో స్థానాలలో మారడం జరిగింది. పదవుల్లోకి వచ్చి తెలిసీ తెలియక మొదట్లో కొన్ని తప్పులు చేసినా తర్వాత తెలుసుకుని సరిదిద్దుకుని, ధక్కా మొక్కలు తిని పదవిలోని కష్టాలు -నష్టాలు తెల్సుకొని రాటుదేలేసరికి -రిజర్వేషన్ల వల్ల ఆయా సీట్లలో వారు పోటీ చేసే అవకాశం కొల్పోయారు ఇలా అవకాశం కొల్పోయిన మహిళలు,దళితులు చాలామంది ప్రస్తుతం రాజకీయాల్లో మనలేక వేరే వృత్తుల్లో స్థిరపడిపోయారు. ఈ ఆటుపొట్లకు తట్టుకుని కేవలం 2,3, శాతం మాత్రమే మళ్ళా వీరు పదవుల్లోకి వచ్చినా వేరే రిజర్వు సీట్లలోనే వీరి గెలుపు సాధ్యమైంది.

ప్రతీసారి మళ్ళీ నాయకత్వం కోసం వెతుకులాట పెద్ద సంఖ్యలు దళితులు, మహిళలు-వీరి స్థానాన్ని మళ్ళీ నాయకుల కుటుంబ సభ్యులే భర్తీ చేశారు. **"సతుల బదులు పతులే"** రాజ్యం చేసే స్థితి, దళితులబదులు పెత్తందార్లు పెత్తనం చెలాయించే దుస్థితి మళ్ళీ ఏర్పడింది. అందరూ కొత్తవారే అదే అనుభవరాహిత్యం, అదే నిరక్షరాస్యత 1995 నాటి పరిస్థితే పునరావృతమైంది.

## రిజర్వేషన్ల విధానం - ఒక పరిశీలన పరిష్కారాలు

మనదేశంలో రిజర్వేషన్ల సమస్య సున్నితమైంది. భావోద్వేగాలను రెచ్చగొట్టే అవకాశాలు ఎక్కువ. రాగద్వేషాలకు అతీతంగా ఆలోచించాల్సిన సమస్య. భారతదేశంలో కులాలు వున్నమాట నిజం. వాటిమధ్య వివక్ష వున్నమాట కూడా నిజమే. కులాల మధ్యే కాదు, లింగవివక్ష, పేదరిక వివక్ష కూడా కులాలకు అతీతంగా ఉంది. సమాజంలోని ఈ మూడు వివక్షతలను తొలగించాలి. ఏదో ఒక క్రమంలో ఈ మూడు వివక్షతలు వారి అభివృద్ధికి ఎక్కడో ఒకచోట అడ్డుపడుతున్నాయి. వారి ఎదుగుదలకు అవరోధంగా మారుతున్నాయి. మనం ఎంచుకున్న ప్రస్తుత రిజర్వేషన్ల పద్ధతి తప్పుగా వుంది. ఆయా కులాల్లో ఎప్పటికప్పుడు మళ్ళీ అంతరాలు పెంచేదిగా వుంది. అందుకే ఎస్సీ వర్గీకరణ, బిసీల్లో ఎంబిసిల సమస్యలు ముందుకు వచ్చాయి. ఇవన్నీ మన

రిజర్వేషన్ల పద్ధతిలో వున్న లోపాల వల్ల వచ్చిన వికృత రూపాలు. అనుభవించిన వారే మళ్ళీ మళ్ళీ రిజర్వేషన్లు పొందడం కొత్త కొత్త సమస్యలకు దారితీస్తుంది. దీనికి పరిష్కారంగా 'క్రీమీ లేయర్' ని తొలగించే పద్ధతిని ప్రవేశపెట్టారు. కాని 'క్రీమీ లేయర్' కూడా ఒక తాత్కాలిక పరిష్కారం మాత్రమే. అసలు మూలాల్లోకి వెళ్ళకుండా ఈ సమస్యను పరిష్కరించలేరు. సుప్రీంకోర్టు 2008లో 'క్రీమీ లేయర్' అమలుచేయాలని ప్రభుత్వాలను ఆదేశించింది. ఆదాయ పరిమితిని మాత్రం అది నిర్ణయించలేదు. కాని కేంద్రప్రభుత్వం మధ్యే మార్గంగా నాలగున్నర లక్షల రూపాయల వార్షికాదాయ పరిమితిని నిర్ణయించింది. దీనికి కూడా చాలా కులాల నుండి, వర్గాలనుండి అభ్యంతరాలున్నాయి. ఆ కులంలో పుట్టిన పేదవారికి ఈ రిజర్వేషన్లు దక్కకుండా అదే కులంలోని కలెక్టరు కొడుక్కో, మంత్రిగారి కూతురుకో ఈ రిజర్వేషన్లు దక్కుతుంటే ఆయా కులాల్లోని పేదలు 'మా సంగతి ఏమిటని' ప్రశ్నిస్తున్నారు.

## రిజర్వేషన్లు - రాజ్యాంగపరమైన అంశాలు

ప్రస్తుతం మనదేశంలో రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే జనాభాప్రాతినిధ్యానికి అనుగుణంగా ఏర్పాటు చేశారు. మిగతా కులాల వారికి, పేదలకి, మహిళలకి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. అందుకే సమాజంలో మహిళలు 50శాతం వున్నా రాజకీయంగా, ఉద్యోగాల్లో కూడా 33 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తున్నారు. అలాగే బీసీ కులాలకి రాష్ట్రాలను బట్టి ఏదో ఒక అంచనాకు వచ్చి కొంత ప్రాతినిధ్యం మాత్రమే కల్పిస్తున్నారు. ఇలా ప్రతి రాష్ట్రంలో తమకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వుండాలని, ఆయా కులాల్లోని అన్ని కులాలకి ఏదో ఒక రూపేణా ఈ రిజర్వేషను దక్కాలని ఆశించడం తప్పుకాదు. కాని ఇది ఆచరణ సాధ్యం కాదు. ఎందుకంటే మొత్తం రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువ ఉండకూడదని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీన్ని పక్కనపెట్టి తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుకుంటూపోయారు. సుప్రీంకోర్టు తీర్పుకు అడ్డురాకుండా ఓటుబ్యాంకు రాజకీయాల కోసం కేంద్రప్రభుత్వం కోర్టు సమీక్ష పరిధిలోకి రాకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో ఈ రిజర్వేషన్లను పెట్టి సమర్ధించుకుంది. 'కొండనాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు' అసలు రాజ్యాంగంలోని 9వ షెడ్యూలునే పున సమీక్ష చేయాల్సివస్తుందని, 9వ షెడ్యూలును సమీక్షించేలా మార్చాల్సివస్తుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. తమిళనాడులో 69 శాతం అమలవుతున్న రిజర్వేషన్లను మెల్లమెల్లగా 2 సంవత్సరాల లోపు 50 శాతానికి తగ్గించుకోవల్సిందిగా తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. రిజర్వేషన్ల ప్రక్రియలో 50:50 దామాషా ఒక నిబంధనగా మారే అవకాశం వుంది. ఇది మంచి ఆలోచనే, అన్ని రాష్ట్రాలు ఆమోదించే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకి మొదట 5శాతం రిజర్వేషన్లు ఇచ్చి సుప్రీంకోర్టు తీర్పుకి అడ్డంకిగా వున్నందున మళ్ళీ 4 శాతానికి పరిమితం చేసింది. ప్రజల భావోద్వేగాలను ప్రభుత్వాలు అదుపులోకి తీసుకురావాలి. కాని దాన్ని విస్మరించి ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తూ కులాల మధ్య కుమ్ములాటలకి ఈ రిజర్వేషన్ల విధానాన్ని అన్ని రాజకీయ పక్షాలు వాడుకుంటున్నాయి.

ఎస్సీ కులాల వర్గీకరణ, కొన్ని కులాల్ని బీసీల్లో చేర్చడం, బిసి రిజర్వేషన్ల శాతాన్ని పెంచడం, బాగా వెనకబడ్డ కులాలకు (ఎంబిసి) జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం లాంటి డిమాండ్ల నేపథ్యంలో ఈ రిజర్వేషన్లపై సమగ్రమైన, శాశ్వతమైన, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టాల్సి ఉంది.

## రిజర్వేషన్ల ప్రాతిపదికను మార్చాలి

పుట్టిన ప్రతి బిడ్డ కుల వివక్షకో, లింగవివక్షకో, పేదరిక వివక్షకో గురికాకూడదు, ఎదిగే అవకాశం ఏ దశలోనూ కోల్పోకూడదు. దీనికి పుట్టిన కులంతోపాటు, ఏ కులంలో పుట్టినా పేదరికాన్ని కూడా ఒక ప్రమాణంగా తీసుకోవాలి. అందరికీ ఎదిగే అవకాశాలు సమానం కావాలి. దానికి మొట్టమొదట కావల్సింది విద్య. విద్యను సమానం చేయడం అంటే ప్రయివేటు స్కూళ్ళను మూసివేయడం కాదు. ప్రభుత్వ స్కూళ్ళలో చదివినా, ప్రయివేటు స్కూళ్ళలో చదివినా వారికి చెప్పే చదువు ఒకటిగా వుండాలి. సిలబస్, విద్యాబోధనలో తేడాలు వుండకూడదు. రిజర్వేషన్ల సమస్యకు నాణ్యమైన చదువు అందరికీ హక్కుగా చేయడం శాశ్వత పరిష్కారం అవుతుంది. ఇటీవల వచ్చిన విద్యాహక్కు చట్టాన్ని సరిగ్గా అమలు చేయడం అందుకు దోహదపడుతుంది. కులం ఒక్కటే ప్రాతిపదిక కాకుండా కులంతోపాటు పేదరికాన్ని ప్రామాణికంగా చేసుకుని రిజర్వేషన్లు నిర్ధారించవచ్చు. గ్రామీణ, పట్టణ నేపథ్యాన్ని, చదువులో ఇంగ్లీషు, తెలుగు మీడియం వ్యత్యాసాలని పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టవచ్చు.

రిజర్వేషన్ల అర్హత ప్రామాణికాన్ని మారిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు. కాని బహిరంగ చర్చా ప్రమాణాలు మెరగుపడకుండా పరస్పర అపనమ్మకాలు, దూషణ భూషణలు ముందుకు వస్తే ఇది సాధ్యపడదు. కాని దురదృష్టవశాత్తూ సాంప్రదాయ రాజకీయ పక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చుపెడుతున్నాయి. ఇది సంఘర్షణకు దారితీస్తుంది. రాజకీయ రగడ చెలరేగుతుంది. రాజ్యాంగ పరిధిలో అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో సమాజంలోని వివక్షతను దూరం చేస్తూ ఈ రిజర్వేషన్లకి పరిష్కారాన్ని సాధించవచ్చు. 'సత్యమెప్పుడూ అప్రియంగా వుంటుంద' న్నది ఆర్యోక్తి. కాని అదే సత్యాన్ని ప్రియమైన రూపంలో చెప్పి మెప్పించాలి. సమస్యలలో వున్న వారిని సానుభూతితో అర్థం చేసుకుని వారిపట్ల సానుకూల దృక్పథంతో ముందుకెళితే ఏదైనా సాధ్యమే.

*మహిళా రిజర్వేషన్లలో పై పరిస్థితులు ఉత్పన్నం కాకుండా ఉండాలంటే మహిళా రిజర్వేషన్ల తీరు మారాలి. స్థానిక ప్రభుత్వాలలోనైనా, చట్టసభల్లోనైనా సీటుకు రిజర్వేషన్ల వల్ల వస్తున్న సమస్య ఇది. అలా కాకుండా మండలము, జిల్లా, రాష్ట్రం యూనిట్‌గా తీసుకుని మహిళలకి నిర్ణీత సంఖ్యలో రిజర్వేషన్లు పార్టీలే కల్పించేలాగా ప్రజాప్రాతినిధ్యం చట్టంలో మార్పు తీసుకురావాలి. దీనికి పెద్ద రాజ్యాంగ సవరణ అవసరం లేదు. కేవలం నిబంధనలను మారిస్తే సరిపోతుంది. అప్పుడు చట్టసభల్లో రిజర్వేషన్లకి రాజ్యాంగం మార్చాల్సిన అవసరం లేదు. పార్టీలకే రిజర్వేషన్ల అంశాన్ని వదిలివేయడం వల్ల సమాజంలోని సగభాగమైన మహిళల ఓట్లకోసమైనా రాజకీయ పార్టీలు రిజర్వేషన్లని అమలు చేస్తాయి. అలా చేయని పక్షంలో ఆయా రాజకీయ పార్టీల గుర్తింపును రద్దు చేసే అధికారం కూడా ఎన్నికల కమీషన్‌కు ఉండాలి. సమస్యను ఎలాగోలా తెగలాగి దాన్ని ముడిపడకుండా చూస్తున్న పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కొత్త పరిష్కారాలవైపు అడుగువేయాలి. లేకపోతే మహిళా రిజర్వేషన్ పీటముడి మరో శతాబ్దానికి కూడా విడివడదు.* ◆

# దిల్ దుఃఖ్ నగర్



ఎప్పుడు
తల్చుకుంటె అప్పుడు
ఎక్కడ
తల్చుకుంటె అక్కడ
నరమేధం సాగించడం
నరహంతకులకు
ఒక ఆటగా
మారిపోయింది
ఆ ఆటను
ఒక క్రైమ్ స్టోరి సినిమాలా చూసి
మరిచిపోవడం
మన పాలకులకు
ఒక అలవాటుగా
మారిపోయింది
ఉగ్రవాదం
పంజా విసిరినపుడు
బాధితులకు
పలకరింపులు
పరిహారపు ప్రకటనలు
దర్యాప్తుకు కమిటీలు
ఉగ్రవాదాన్ని
కూకటివ్రేళ్ళతో
పెకలిస్తామని
కాగితపు పులుల్లా
గాండ్రింపులు
ఇవీ...దశాబ్దాలుగా
ఉగ్రవాద
నిర్మూలనకు
తీసుకుంటున్న చర్యలు
ఈ వ్యవహార శైలిలో
మార్పు రానంతకాలం
ఎక్కడో ఒక చోట
ఉగ్రవాదం
ఉరుముతునే వుంటుంది
అమాయక ప్రజల ప్రాణాలను
కబళిస్తూనే ఉంటుంది
ఇంకా ఎన్నో ఎన్నెన్నో
దిల్‌సుఖ్‌నగరాలను
దిల్ దుఃఖ్ నగరాలుగా
మార్చుతూనే వుంటుది

నంద్యాల రామకృష్ణంరాజు
సెల్ : 78423 44828

# తెలంగాణ బేతాళ కథకు ముగింపు లేదా?

- మైత్రీజ్వాల

**చెట్టు మీది శవాన్ని దించి విక్రమార్కుడు తన భుజాన వేసుకోని నడవసాగాడు.రాజా! ఇలా మౌనభంగం కాగానే మళ్ళీ మళ్ళీ మాయమైపోతున్న నన్ను పట్టుకోని భుజాన వేసుకుంటున్నారు, నీకు శ్రమ తెలియకుండా కథ చెబుతా! వినమని శవం కథ చెప్పటం మొదలుపెట్టింది.. షరతులు, షరా మాములే. తెలిసి చెప్పకపోతే తల వక్కలవుతుందన్న హెచ్చరిక కూడ ఉండనే వుంది. తెలంగాణ సమస్య రాష్ట్రంలో బేతాళ కథలగా గత పన్నెండేళ్లుగా అలా కొనసాగుతూనే వుంది. ముగింపు ఎప్పుడో తెలిసేలోగా మళ్ళీ కొత్త కథ మొదలవుతుంది. ఆశయాలు, ఆకాంక్షలు, ఆశలూ, నిరాశలు, తిట్ల పురాణాలు, శాపనార్థాలు, భావోద్వేగాలు, భావోద్రేకాలు, భావదారిద్ర్యాలు, అనవసర రాద్ధాంతలు, ఆవేశాకావేషాలు, మాటల తూటాలు, ఈటేల తూణీరాలు, తిట్ల దండకాలు, ఖబడ్దార్‌లు, కాకరకాయలు, నాలుకలు కోయటాలు, తెగ నరకటాలు, వ్యక్తిగత విమర్శలు, రాజకీయ బేరసారాలు, సీట్లు, ఓట్లు, రాజకీయ ప్రయోజనాలు, మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు? మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు? నీకిది, నాకది (క్విడ్ ప్రో కో) ఒప్పందాలు, అహాలు, అహంకారాలు, హహాకారాలు, ఘీంకారాలు తమదకా వస్తే దాటవేతలు, కప్పదాట్లు, "వేడి పుట్టించే చర్చలు, వెలుగు రాని పరిష్కారాలు" వెరసి ఏ టి.వి. చర్చల్లో చూసిన ఇవన్నీ కనిపిస్తాయి.**



**గ**త పన్నెండేళ్లుగా రాష్ట్రంలో ఈ పరిస్థితులు మళ్ళీ మళ్ళీ రిపీట్ అవుతున్నాయి. ఎప్పటికప్పుడూ నిన్నమొన్న జరిగినట్లుగా పచ్చి పుండులా, మానని గాయాన్ని గెలికినట్లుగా, గుండెలు పిండి చేసే రాక్షస కరాళ క్రీడ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఎప్పటికప్పుడూ రావణకాష్టంలా రగులుతున్న ఈ వ్యవహారం దేశంలో ఎలాంటి తీరం వైపు చేరుతుందో కాలమే తెల్చాలి. రాష్ట్రంలో, దేశంలో చాలామందికి ఒకటే వేదన.. తెలంగాణ రాష్ట్ర విభజన సమస్య ఒక కొలిక్కి వస్తే చాలనే ఆశ పడుతున్నారు.

ప్రజలే చరిత్ర నిర్మాతలు! నాయకులు అందులో భాగమే! ఉద్యమాల నుండే నాయకత్వం ఎలా వస్తుందో పరిష్కారాలు కూడ ప్రజల నుండే వస్తాయి. "ఆలస్యం వల్ల అమృతం విషం కాకముందే", తెలుగుజాతి మెల్కొని దీనికి ఒక స్పష్టమైన పరిష్కారం చూపాలి. సమస్య ఢిల్లీలో వుందని అనిపించినా గల్లీలోనే పరిష్కరించుకొనే తెగువ, ధైర్యం, చొరవ, తెలివి మనకే సొంతం కావాలి. లేకుంటే ఈ సమస్య తెగేదాక లాగితే పొయేది మన పరువు ప్రతిష్టలే. పిట్టల్లా రాలిపోతున్న పిల్లల జీవితాలే, చివరకు మిగిలేది శ్మశాన వైరాగ్యమే! ప్రగతి శీల ఉద్యమాలకి ప్రజల నుండే పరిష్కరాలు లభిస్తాయి.

**పడిలేచే కెరటం - కాల పరీక్షకు నిలబడిన తెలంగాణ ఉద్యమం :**

వచ్చిపోయే అలలే కాదు ఉవ్వెత్తున ఎగిసిపడే ఉప్పెనలు, సునామీలు తెలంగాణ ఉద్యమంలో గత అరవైయేళ్ళుగా కనపడుతున్నాయి. ఇక అమావాస్య, పౌర్ణమిలా అలల అలజడి ఉండనే ఉంది. 1953 ఫజల్అలీ కమీషన్ వేసింది మొదలు.. విశాలాంధ్ర భావనకు వ్యతిరేకంగా వచ్చిన అభిప్రాయాలు ప్రత్యామ్నాయంగా, పరిష్కారంగా, పెద్దమనుషుల ఒప్పందాలు, ప్రత్యేక బోర్డులు ఇలా అనేక షరతులతో కలిపిన తెలంగాణ విడిపోవాలని 1969 జై తెలంగాణ ఉద్యమం, 1973లో జై ఆంధ్ర ఉద్యమాలు వచ్చాయి. 1996లో మళ్ళీ అగ్గిరాజుకున్నా, 2001లో తెలంగాణ అకాంక్షలను వ్యక్తీకరిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి (టి.ఆర్.యస్.) ఆవిర్భవించింది. ప్రజల అకాంక్షలు కాలనుగుణంగా మారుతుంటాయి. ఎటొచ్చి నాయకులు, పార్టీలు, రాజకీయాలే

ప్రజలకు సమస్యలుగా మారిపోయాయి. నాయకుల రాజకీయ ప్రయోజనాలు, పదవీ లాలసాలు, గులాంగిరీలు, పదవి వస్తే ఒక రకంగా, రాకపోతే మరో రకంగా, నరంలేని నాలుకలు మాట్లాడే మాటలు ఇవన్నీ తెలంగాణ ప్రజలని నిత్యం వంచిస్తున్నాయి.

సీట్లు, ఓట్లకి నిలబడిన 1971 నాటి ఎన్నికలలోనూ, ఇటీవల జరుగుతున్న ఉప ఎన్నికలలోనూ తెలంగాణ ప్రజలు తమ అకాంక్షని స్పష్టంగా తెలుపుతున్నారు. కానీ ఈ పదవీ లాలస, గులాంగిరీ ముందు ఢిల్లీలో జరిగే రాజకీయ టక్కుటమార విద్యల ముందు తెలంగాణ అకాంక్ష నిలబడ లేకపోయింది. తెలంగాణ ప్రజాసమితి కాంగ్రెస్‌లో విలీనం అలాంటిదే.

2009 డిసెంబర్ 8 వరకు తెలంగాణ విషయంలో అసెంబ్లీ తీర్మానానికి కట్టుబడి ఉన్నామని ప్రజలకు నమ్మబలికిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల శాసనసభ్యులు, ఇతర నేతలు డిసెంబర్ 9న తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే రాజీనామాలు చేయటంతో ఆ పార్టీలు ప్రజలని ఎంతమోసం చేసాయో బయటపడింది. ఎన్నికలలో గెలవటానికి "ఎప్పటికెయ్యడి" అన్నట్లు తాత్కాలిక హామీలిచ్చి ప్రజలని మోసం చేసి 2004లో అటు కాంగ్రెస్, 2009లో ఇటు టిడిపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించటమే లక్ష్యంగా ఏర్పడిన టిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నాయి. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయ పూనుకున్న వెంటనే ఆ రెండు పార్టీలు తమ విధానం నుండి తప్పుకున్నాయి. ఇదంతా ప్రజలని మోసం చేసేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు, నాయకులు ఆడిన వికృత రాజకీయ క్రీడ. తెలంగాణ సమస్య పరిష్కారం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం వల్ల అనేక అనర్ధాలకు దారితీస్తోంది. ఇక కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం అలసత్వాన్ని ప్రదర్శించకుండా పరిష్కారించాలి.

**జగనూ-తెలంగాణా :**

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జరుపుతున్న చర్చల్లో ఇటీవల రెండు అంశాలు చర్చకు వస్తున్నాయని తెలుస్తుంది. ఒకటి– తెలంగాణ ప్రాంతీయ అకాంక్ష. రెండవది–కాంగ్రెస్ పార్టీకి జగన్ గండం. విచిత్రం ఏమిటంటే గత అరవైయేళ్ళుగా సాగుతున్న ఉద్యమం ఒకటైతే, గత నాలుగేళ్లుగా కాంగ్రెస్‌కు పడిన గుదిబండ జగన్. ఈ రెండు సమస్యలని ఒకే ధృక్పధంతో చూస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే ఎవరికైనా జాలేస్తుంది. అందుకే ఈ సమస్యపై మొదట అన్ని పార్టీలతో సంప్రదించి చివరికి తమ సొంత పార్టీలోనే చర్చిస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇటీవల సెలవిచ్చారు. ఇంట గెలిచి రచ్చ గెలవాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ రచ్చ గెలిచి, ఇంట్లో పోరు పెట్టుకుంది. ఇటీవల భారత హోం మంత్రి షిండే జరిపిన అఖిలపక్షం తరువాత రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంతో సహా అన్ని పార్టీలు తమదైన శైలిలో ఏదో ఒకరకంగా తెలంగాణకి అనుకూలం అని ప్రకటించాయి. ఇచ్చేది మేమే – తెచ్చేది మేమే అన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో తెలంగాణ ఇచ్చినా, ఇవ్వకున్నా చచ్చే పరిస్థితి తెచ్చుకుంది. నూటాఇరవైయెనిమిదేళ్ల కాంగ్రెస్ పార్టీ దేశంలో ఒక రాష్ట్ర విభజన విషయంలో ఇంత "డిఫెన్స్"లో పడిపోవటం ఆశ్చర్యం అనిపించదు.

తాంబులాలు ఇచ్చేశాం తన్నుకు చావండి అన్నట్లు అఖిలపక్షం పెట్టి పార్టీల అభిప్రాయాలు తీసుకున్న కేంద్రం తను పరిపాలిస్తున్న పార్టీ అభిప్రాయాలనే ఇప్పటివరకు సరిగా చెప్పకపోవటంతో రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం కానీ, పిల్ల కాంగ్రెస్‌గా పిలవబడుతున్న వైయస్ఆర్ కాంగ్రెస్ కానీ, అఖిలపక్షంలో కొన్ని అస్పష్టాలతోనైనా స్పష్టంగా చెప్పినట్లు చెప్పుకుంటున్నారు. కానీ ఆ పార్టీలలోని సీమాంధ్రకు సంబంధించిన కొందరు ప్రధాన నాయకులు పార్టీల అభిప్రాయాలకి వ్యతిరేకంగా గత నెల రోజులుగా సమైక్యా ంధ్ర సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు.

2014 ఏప్రియల్‌లో జరగాల్సిన రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటినుండి మరో పద్నాలుగు నెలల సమయం వుంది. కాని ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో ఎన్నికల వేడి రాజుకుంది. పార్టీల మధ్య కొత్త రాజకీయ సమీకరణాలకు చర్చలు మొదలయ్యాయి. ఒక వంక చంద్రబాబు పాదయాత్ర, మరో వంక షర్మిల ఆగిపోయిన పాదయాత్ర కొనసాగింపు, సహకార ఎన్నికల విజయోత్సాహంతో ఇటు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి కొత్త ఆశలతో కొనసాగుతున్నారు. ఇక టిఆర్ఎస్ పార్టీ వంద అసెంబ్లీ, పదిహేడు పార్లమెంట్ సీట్లలో గెలవాలని లక్ష్యంతో ముందుకెళు తుంది. గడువుకు ముందుగానే ఎన్నికలు వస్తే ఏంచేద్దామనే విషయంలో కూడ పార్టీలు చర్చిస్తున్నాయి. ఈనేపథ్యంలో తెలంగాణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తనకు తాను విధించుకున్న గడువు జనవరి 28 కాస్త నిరవధికంగా వాయిదా

పడింది. సంప్రదింపులు కొనసాగుతున్నాయనే సన్నాయి నొక్కులని కాంగ్రెస్ పార్టీ, కేంద్ర నాయకులు అప్పుడప్పుడు వినిపిస్తున్నారు. ఇవి చాలా సున్నితమైన సమస్య అంటూ గంభీరంగా, గుంబనంగా వ్యవహరిస్తున్నారు. మరో ఆరు నెలలు తెలంగాణ సమస్యకి పరిష్కారాన్ని వాయిదాల మీద వాయిదా వేస్తూ నెట్టుకొస్తే ఆ తరువాత కాగల కార్యం గంధర్వులే తీరుస్తారని కొందరు అంటున్నారు. మళ్ళీ ఉప ఎన్నికలు రాకుండా అసెంబ్లీ కాల పరిమితికి ఆరు, ఏడు నెలల ముందు తెలంగాణపై కేంద్రం ఒక స్పష్టమైన ప్రకటన చేస్తుందని మరికొందరు అంచనా వేస్తున్నారు.

## 2014 తెలంగాణ డెడ్‌లైన్ కాబోతుందా?

అదిగో తెలంగాణా! ఇదిగో తెలంగాణా! అంటూ 2004 నుండి 2009 ఎన్నికల్లో కూడ పబ్బం గడుపుకున్న సాంప్రదాయ రాజకీయ పార్టీలకు (సారా పార్టీలకు) 2014 ఎన్నికలు కీలకం కానున్నాయి. ఒకరకంగా పరీక్షగా మారనున్నాయి. ఇప్పటిదాకా ఎన్ని వేషాలు వేసినా చెప్పిన అభిప్రాయాలను గంటల్లోనే మార్చుకొని "యు టర్న్" తీసుకొని మళ్ళీ మళ్ళీ మోసం చేస్తున్న వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఇక 2014 ఎన్నికల్లో పార్టీలనే అటోఇటో తెల్చుకో మంటున్నారు. ఈలోగా పౌరసమాజం నుండి కొన్ని పరిష్కారాలు రావాల్సివుంది. మొదటగా ఈ పరిస్థితికి కారణం మీరంటే మీరని తగువులాడుకోవటం కన్నా, పరిష్కారం వైపు ఆలోచించాలి. ఏనుగంత సమస్యను ఎదురుగా పెట్టుకొని మీనమేషాలు లెక్కించటం అనవసరం. గత మూడేళ్ళుగా తెలంగాణ ప్రజలు తమ అకాంక్షలని వచ్చిన ప్రతి ఉప ఎన్నికల్లో తెలియజెస్తూ వచ్చారు. అలాగే సమస్యను నాన్చినాకొద్దీ అది మరింత పీటముడి పడే అవకాశం ఎక్కువ. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్వేషపూరిత వాతావరణాన్ని తొలగించటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. రాజ్యాంగ బద్ధంగానే ప్రస్తుత సంక్షోభంపై నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడితే ఉపద్రవం ఏమి రాదని గమనించాలి. సామరస్య పూర్వక పరిష్కారాలు సూచించాలి. అప్పుడు ఈ సమస్యకి పరిష్కారం లభిస్తుంది. సాగునీరు, హైదరాబాద్ సమస్యలను భూతద్దంలో పెట్టి చూసేకన్నా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఆ చిక్కుముళ్లను విప్పాలి. పాకిస్థాన్, ఇండియా విడిపోయినప్పుడు జీలం నది జలాలను ఒక్క రక్తపు చుక్క చిందకుండా పరిష్కారించుకున్న మనమే రాష్ట్రాల మధ్య నీటి విభజనను పెద్దగా చూడటం అవివేకం. ఇక హైదరాబాద్ సమస్య కూడ అంతే!

## మనసుంటే మార్గం ఉండకపోదు :

రాష్ట్ర విభజనపై మొదట నిర్ణయం తీసుకొని ఆ తర్వాత మిగతా సమస్యల గురించి మాట్లాడితే బాగుంటుంది. కాని దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న చర్చ చూస్తే, గుర్రాన్ని బండి వెనక కట్టి లాగుతున్నట్లుగా అనిపిస్తుంది. విభజన సూత్రం నిర్ణయం అయితే నీళ్ళు, నిప్పులు అన్ని మాట్లాడుకోవచ్చు. మొదట ఇది మాట్లడితేనే అది అవుతుందంటేనే సమస్య మళ్ళీ మొదటికి వస్తుంది. అలా కాకుండా ఉండాలంటే, డిసెంబర్ ఏడున ఏమైంది, తొమ్మిదిన ఏమి జరిగింది, పదిన పార్టీలు మాట ఎలా మార్చాయి, ఇరవైమూడున మరో ప్రకటన ఎందుకు వచ్చింది. ఇలా చర్చలు ఈ తేదీల చుట్టూ తిరిగితే లాభం లేదు. తెలంగాణకి ఏ పార్టీ ఎంత ద్రోహం చేసింది, ఎలా చేసింది అంటే కూడ తిలాపాపం తలాపిడికెడులాగా అవుతుంది. ఇప్పటికైనా ప్రజల అకాంక్షలని గుర్తించి సమగ్రమైన చర్చ సామరస్య పరిష్కారాలతో ముగింపు పలకాలి. లేకపోతే బేతాళ కథలో శవంలాగే తెలంగాణ సమస్య మళ్ళీ మళ్ళీ లేస్తుంది.

## ప్రజలే గెలవాలి :

రాష్ట్రం సమైక్యంగా ఉండటం వల్ల బ్రహ్మాండంగా ఏమీలేదు. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన అద్భుతాలు ఏమి జరగవు, స్వర్గం దిగిరాదు. మనకున్న సమస్యల్లా పాలనా దారిద్ర్యమే. పాలన కేంద్రీకృతమే గల్లీలో సమస్యలకి, ఢిల్లీలో పరిష్కారాలుంటే గ్రామ స్వరాజ్యం రాదు. అలాగే ప్రజలకి విద్య, ఆరోగ్యం అందని ద్రాక్షపండే అయినప్పుడు రాష్ట్రం సమైక్యంగా ఉన్నా, విడిపోయినా ప్రజలకు ఒరిగేదేమి లేదు. ఎన్నికల్లో డబ్బు, సారా విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ జన రాజకీయం బదులు, ధన రాజకీయాన్ని చేస్తున్న సారా పార్టీలు చేసే రాజకీయం జన జీవితాన్ని ఏ మాత్రం మెరుగుపరచదు. కోట్లు ఖర్చుపెట్టి సీట్లు సంపాదించే ఈ ఎన్నికల వ్యవస్థ వల్ల నాయకులు గెలుస్తూ ప్రజలు ఓడిపోతుంటారు. ఈ లోపాలు లేని ప్రజాస్వామ్య వ్యవస్థను మనం ఏర్పరచుకున్నప్పుడే నిజమైన గెలుపు ప్రజలది అవుతుంది. అప్పటిదాక నాయకుల నాటకాలు, పాలకుల ఆగడాలు, పార్టీల వంచనలు కొనసాగుతూనే వుంటాయి. నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిను ప్రజలు తెచ్చుకుంటే అందరికీ ఎదిగే అవకాశాలతో పాటు, వివక్షకు గురికాని సమాజం వస్తుంది. ◆

# శాసనసభా కమిటీ నివేదికను అమలుచెయ్యండి

## ముఖ్యమంత్రికి అఖిలపక్షం డిమాండ్



తెలంగాణకు తలమానికంగా నిలిచిన నిజాం షుగర్స్ ప్రయివేటీకరణను రద్దు చేసి రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేదా సహకార సంఘంగా రైతులు ముందుకొస్తే వారికి అప్పగించాలని లోక్‌సత్తా పార్టీ, స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య (ఫీఫా) ఆధ్వర్యంలో డా॥ జయప్రకాష్ నారాయణ్ అధ్యక్షతన మార్చి 1, 2013న హైదరాబాద్‌లో జరిగిన రాజకీయ పార్టీల, రైతు సంఘాల అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.

నష్టాలు వస్తున్నాయనే తప్పుడు వాదనలతో రాష్ట్ర ఖజానాకు, రైతులకు కూడా తీవ్ర అన్యాయం చేస్తూ 2002లో నిజాం షుగర్స్ (ఎన్ఎస్ఎల్)ని ప్రైవేటుపరం చేశారని, ఆరోజులలో రూ.500 కోట్ల విలువైన ఎన్ఎస్ఎల్‌ని రూ.67 కోట్ల నామమాత్రపు ధరకు ఇవ్వటమే కాకుండా, రూ.300కోట్ల రాయితీలను ప్రైవేటు సంస్థకి ఇచ్చి రూ.12 కోట్లు ఉద్యోగులకు వీఆర్ఎస్ పరిహారం కింద చెల్లించటం ప్రజాప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీయటమని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారు. నిజాం షుగర్స్ కొనుగోలుదారు ఇంతవరకూ నయాపైసా ప్రభుత్వానికి ఇవ్వలేదన్నారు. ఈ అవకతవకలపై విచారణ జరిపేందుకు 2004లో ఏర్పాటైన శాసనసభ కమిటీ... రాష్ట్ర ప్రయోజనాలకు, ముఖ్యంగా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు తీవ్ర నష్టదాయకంగా ఉన్నందున నిజాం చక్కెర కర్మాగారం ప్రైవేటీకరణను వెంటనే రద్దుచేయాలని 2006 ఆగస్టులో ఏకగ్రీవ సిఫార్సు చేసిందన్నారు. ఎన్ఎస్ఎఫ్‌లోని 2200మంది ఉద్యోగులలో 1800మందిని ప్రైవేటు యాజమాన్యం తొలగించిందని, ఫలితంగా బోధన్ కర్మాగారం ప్రాంతంలో 120మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడటమో, ఆకలిచావులకు గురవటమో జరిగిందని అన్నారు. నిజాం షుగర్స్ చెరకు సాగుదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందిస్తూ ఆరు వారాలలోగా నిర్ణయం తీసుకోవాలని 2007, ఆగస్టు 28న హైకోర్టు చెప్పినా ఇంతవరకూ చర్యలు లేవన్నారు.

నిజాం చక్కెర కర్మాగారం ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని చెరకు రైతులకు దేశంలోని చాలా రాష్ట్రాలలోకంటే ఎక్కువ రేటు వచ్చేదని, ఇప్పుడు దేశంలోనే తక్కువ రేటు లభిస్తోందని, శాసనసభ కమిటీ నివేదిక ప్రకారం తక్షణం నిజాం షుగర్స్ ప్రయివేటీకరణని రద్దుచేయాలని 2011 నుంచి లోక్‌సత్తా డిమాండ్ చేస్తోంది. శాసనసభ కమిటీ నివేదిక ప్రకారం నిజాం షుగర్స్‌పై నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తాజాగా మరోమారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన నేపథ్యంలో లోక్‌సత్తా, స్వతంత్ర రైతుసంఘాల సమాఖ్య ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశం కూడా అదే నిర్ణయాన్ని బలపరిచింది. నిజాం షుగర్స్ ప్రయివేటీకరణని రద్దుచేసి ప్రభుత్వమే నిర్వహించాలని లేదా సహకార రైతు సంఘాలకు అప్పచెప్పాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ తీర్మానం మేరకు సమావేశం ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిని జేపీ నేతృత్వంలో సచివాలయంలో కలిసి విజ్ఞాపనపత్రం అందించింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి రైతుప్రయోజనా లకనుగుణంగా నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు జేపీ, ఇతర నాయకులు తెలిపారు.

నిజాం షుగర్స్ భవిష్యత్తు పేరుతో జరిగిన అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో డా॥ జయప్రకాష్ నారాయణ్ (లోక్‌సత్తా, ఫీఫా), ఎం. కోదండరెడ్డి, జి. చిన్నారెడ్డి (కాంగ్రెస్), పద్మా దేవేందర్ రెడ్డి (టీఆర్ఎస్), గట్టు రామచంద్రరావు, నాగిరెడ్డి (వైకాపా), మల్లారెడ్డి (బీజేపీ), రావుల వెంకయ్య, పశ్య పద్మ( సీపీఐ), జానకి రాం (ఆర్ఎస్‌పీ), కోటయ్య, డి.వి.కృష్ణ (సీపీఐ-ఎంఎల్-ఎన్‌డీ), చిక్కుడు ప్రభాకర్, ఎం. అప్పిరెడ్డి, వి. నాగిరెడ్డి (నిజాం షుగర్స్ పోరాట సమితి), అజయ్, నర్సారెడ్డి, రాజారెడ్డి (బోధన్ రైతులు), ఎం.వి శ్రీనివాసరెడ్డి (ఏపీసీసీ కిసాన్ ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్), పి.భాస్కరరావు (ఫీఫా), కటారి శ్రీనివాసరావు (లోక్‌సత్తా పార్టీ) తదితరులు పాల్గొన్నారు. ◆




# రైతులను దోపిడీ చేస్తున్న మార్కెట్ వ్యవస్థ

- సేంద్రియ వ్యవసాయం అన్ని విధాలా మేలు..
- వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

**ఖమ్మం**

మార్కెట్ వ్యవస్థ రైతులను నిలువుదోపిడీ చేస్తుందని, ఉత్పత్తులను పెంచే సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని తెలుగుదేశం నేత, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, యలమంచిలి శివాజీలు అన్నారు. స్వతంత్ర్య రైతు సంఘంలో సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్‌లోనూ బినామీల పేరు మీద వ్యాపారులే కూరగాయల అమ్మకాలు చేస్తున్నారని, రైతే నేరుగా తాము పండించిన కూరగాయలు అమ్మితేనే లాభాలు వస్తాయని సూచించారు. రైతులు లాభసాటి వ్యవసాయం గురించి ఈ సదస్సు నిర్వహించడం వారి లాభాల గురించి చర్చించడం సంతోషదాయకమన్నారు. రైతులు రియల్‌బూమ్‌తో భూముల ధరలు పెరగడంతో తమ పొలాలను విక్రయించడం మంచిదికాదని సాధ్యమైనంత వరకు సేంద్రియం గురించి ఆలోచించాలని, భూసారాలు పెంచే ఎరువులు వాడాలని, తద్వారా తక్కువ పెట్టుబడితో రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తీసుకువస్తే దళారీలు రైతన్నలను దోచుకుంటున్నారని, దళారీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయాన్ని 2008 నుంచి చేస్తుందన్నారు. 4 ఆవులను పెంచుతూ కృత్రిమ ఎరువులు తయారు చేస్తున్నామని, సారవంతమైన భూమిలో సేంద్రీయ పదార్థాం పెంచాలన్నారు.

ప్రకృతి వ్యవసాయం గురించి కంపోస్టు ఎరువులు, భూమిలో ఎరువులు గురించి రైతులకు ఆయన వివరించారు. ఈ సదస్సుకు స్వతంత్ర్య రైతు సంఘం సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సామినేని రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చేకూరి కాశయ్య, స్వతంత్ర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పి. భాస్కర్‌రావు, ప్రొ.అల్తాఫ్ జానయ్య, గుణవంతరావుపాటిల్, ఎస్ఆర్ఐ ముత్యాల రామయ్య, వ్యవసాయశాఖ ఏడీఏ, రైతులు, తెలుగుదేశం రైతు సంఘం జిల్లా నాయకులు మందడపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్యం వాహనం ప్రారంభం

గ్రామాల్లో రైతులకు సూచనలు, ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాల గురించి తెలిపేందుకు గ్రామస్వరాజ్యం వాహనం ఏర్పాటుచేయడం జరిగిందని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, యలమంచిలి శివాజీలు అన్నారు. వాహనాన్ని ప్రారంభించి గ్రామంలో తిరుగుతూ రైతులకు సలహాలు, సూచనలిస్తుందని తెలిపారు.

# ఓటరు జాబితాను సవరించండి



## అమీర్‌పేట్

త్వరలో ఎన్నిక జరగబోయే బోరబండ డివిజన్‌కు చెందిన ఓటర్ జాబితా తప్పుల తడకగా ఉందని, తక్షణం దాన్ని సవరించాలని కోరుతూ లోక్‌సత్తా నియోజకవర్గం నాయకులు సాంబిరెడ్డి ఇతర కార్యకర్తలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎంసీ సకలారెడ్డిని కలిశారు. ఈ మేరకు వారు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తికి ఎక్కువ మంది భార్యలు, ఒకే పేరు, చిరునామాతో పలుమార్లు పేర్ల నమోదు, తండ్రీ కొడుకుల వయోభేదం కేవలం నాలుగు లేదా అయిదు సంవత్సరాలుండటం, పురుషులకు స్త్రీలింగాన్ని వాడటం వంటి విచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆన్‌లైన్ విధానంలో తాము ఓటరు జాబితాలో తప్పులను గుర్తించామని చెప్పారు. తక్షణం ఓటరు జాబితాను సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారిని కలిసినవారిలో లోక్‌సత్తా నాయకులు వాణి యశోధర, యు.వి.రాజు, శ్రీధర్, మీరావలి తదితరులున్నారు.

### తప్పుల తడకగా జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి సాంబిరెడ్డి ఆధ్వర్యంలో లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలు జూబ్లీహిల్స్ ఓటరు జాబితాను జల్లెడ పట్టారు. మొత్తం 2,27,000 మంది ఓటర్లలో 805 మంది బోగస్ ఓటర్లుగా 60,000 మందికి తండ్రి, భర్త పేర్లు తప్పులుగా దొర్లినట్టు గుర్తించారు. తల్లి తండ్రి వారి సంతానాల మధ్య వ్యత్యాసం 4 నుంచి 6 ఏళ్లుగా నమోదయ్యాయి. వందేళ్లు పైబడిన వారు 35 మంది ఉండగా 197 వారి బంధులకు కూడా పెట్టేశారు. ఓటరు జాబితాలో తప్పులను తక్షణం సవరిస్తామని ఎన్నికల అధికారి శివపార్వతి లోక్‌సత్తా నేతలకు హామీ ఇచ్చారు. లోక్‌సత్తా సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి హైమాప్రవీణ్, వి.వి. రాజు, శ్రీధర్‌రాజు, శంకర్ తదితరులు ఎన్నికల అధికారిని కలిసినవారిలో ఉన్నారు.

## విద్యుత్ కోతలు

### విద్యార్థులను మినహాయించండి: లోక్‌సత్తా

వరుస ప్రభుత్వాల వైఫల్యంతో పెనుసంక్షోభంలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టగల శక్తి రాష్ట్రప్రభుత్వానికి సమీప భవిష్యత్తులో ఉన్నట్టు కనిపించటంలేదని, కనీసం విద్యుత్ కోతలను హేతుబద్ధీకరించి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కష్టాలు లేకుండా చూడాలని లోక్‌సత్తా పార్టీ ముఖ్యమంత్రిని డిమాండ్ చేసింది.

పరీక్షల సమయంలో రాత్రిపూట విద్యుత్ కోతల వల్ల చదువు దెబ్బతిని విద్యార్థుల భవిష్యత్తు మసకబారుతుందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు గ్యాస్ కోసం, సెంట్రల్ విద్యుత్ గ్రిడ్ నుంచి విద్యుత్ సరఫరా కోసం కేంద్రం మీద రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి పెంచాలన్నారు.

రానున్న బడ్జెట్‌లో అదనపు విద్యుదుత్పత్తి మీద, పంపిణీ, సరఫరా నష్టాల తగ్గింపు మీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని కటారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.

# నరమేధం పాలకుల వైఫల్యమే

## లోక్‌సత్తా ఆధ్వర్యంలో శాంతిర్యాలీ.. మృతులకు నివాళులు



## విజయనగరం

హైదరాబాద్ బాంబుపేలుళ్ల ఘటనకు పాలకుల వైఫల్యమే కారణమని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ అన్నారు. మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని, ఉగ్రవాదానికి వ్యవతిరేకంగా లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలు కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద శాంతిర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొతులు చేతపట్టి మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర వీడి పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతలపూడి అప్పలరాజు, ఎల్.శివరామారావు, కె.దయానంద్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల పాలన కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి



## రాయదుర్గం

నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనవల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందని, ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచి పోయాయని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని చదంగొల్లలదొడ్డి గ్రామంలో నిర్వహించిన పల్లె మేల్కొలుపు కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు బి. బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక ప్రభుత్వాల సాధికారతను దెబ్బతీయడమే కాకుండా మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు జరపకుండా ప్రత్యేకాధికారుల పాలనను ప్రవేశపెట్టి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అందించకుండా వారి జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తలసరి గ్రాంటు రూ. 1000 ప్రకటించి మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు. కరవు రైతులకు ప్రభుత్వం తక్షణమే ధాన్యానికి గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ విషయమై లోక్‌సత్తా పార్టీ రాయదుర్గం, గుమ్మగట్ట, డి.హిరేహాల్ మండలాల్లో రైతులను చైతన్యపరుస్తూ శాంతియుత ఉద్యమాలకు శ్రీకారం చూడుతూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె.అబ్దుల్లా, రైతు సంఘం నాయకుడు ఫణిభూషణ్, నాగరాజ్, కుమార్, తిప్పేస్వామిలు పాల్గొన్నారు.

# కదిరిలో సభ్యత్వ నమోదు

అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో జరిగిన కార్యక్రమంల యువసత్తా రాయలసీమ సమన్వయ కర్త శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద విద్యార్థి సమాఖ్య అనే స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జిల్లాలో ఒక మంచి విద్యార్థిసంఘంగా పేరుగాంచిందని, ఆ సంస్థ వ్యవస్థాపకుడు బయ్యారెడ్డితో పాటు 70 మంది యువకులు లోక్‌సత్తా పార్టీలో సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందని, కదిరి పట్టణంలో పార్టీ యువజన విభాగం యువసత్తా ఆధ్వర్యంలో పేద విద్యార్థి సమాఖ్య కలిపి విద్యార్థుల సమస్యలపై కలిసి పోరాడతామన్నారు.





ఆర్&బి బంగ్లాలో సమావేశం అనంతరం కదిరి పునవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి లోక్‌సత్తా పార్టీ ఇంచార్జి హేమంత్, రెడ్డెప్ప, అంజ, సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి



## చిలకలూరిపేట

యువత ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని అప్పుడే ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాయని విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ అన్నారు. పట్టణంలోని వికాస్ పబ్లిక్ స్కూల్‌లో లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బాంబుదాడిలో మరణించిన వారికి సంతాప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ కేంద్రమంతి రెండు రోజులకు ముందే ఉగ్రవాదులతో ముప్పు పొంచి ఉందని హెచ్చరించినా రాష్ట్ర పోలీసులు తగిన విధంగా స్పందించలేదన్నారు. ముష్కరులు దాడిచేసినపుడు హడావుడి చేసి తరువాత నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారన్నారు. లోక్‌సత్తా పార్టీ ఇంచార్జ్ మాదాసు భానుప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల నియామకంలో ప్రభుత్వానికి అనుగుణంగా ఉండే వారిని కీలకమైన పోస్టులలో నియమిస్తున్నారని అన్నారు. అలాకాకుండా ప్రతిభ, సమర్థత, నిజాయతీ కలిగిన వారిని నియమించాలని కోరారు. అనంతరం వారికి 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు మురికిపూడి ప్రసాద్, సాదిక్, ఖాదర్, రాజేష్, వికాస్, స్కూల్ ప్రిన్సిపల్ పవన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సనత్‌నగర్‌లో జనచైతన్య సభలో డా॥ జయప్రకాష్ నారాయణ్

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15




హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్‌లో జరిగిన బాంబుపేలుళ్ళ దృశ్యాల్ని
పరిశీలిస్తున్న డా॥ జయప్రకాష్‌నారాయణ్

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad